# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 23 డిసెంబర్ 2023 | 16 పేజీలు


## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



2లో...

## కోల్‌బెల్ట్ ఏరియాలో అసెంబ్లీ ఎన్నికలు ఒక పరిశీలన

2 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కోల్‌బెల్ట్‌లో బిఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘమే కారణమని మాజీ ఎమ్మెల్యేలు అధిష్టానానికి రాంగ్ ఫీడింగ్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. దీంతో బిఆర్ఎస్ అధిష్టానం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నట్లుగా భావించినట్లు తెలుస్తోంది. కోల్‌బెల్ట్ ఏరియాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఓటమికి అనేక కారణాలు ఉన్నప్పటికీ వాటన్నింటిని పక్కన పెట్టి టిబిజికెఎస్ వైఫల్యాలను చూపుతున్నట్లుగా తెలుస్తోంది. బిఆర్ఎస్ అధిష్టానం కోల్‌బెల్ట్ ఏరియాలో ఓటమికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కారణమని భావనతో ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాలని పేర్కొనడం టిబిజికెఎస్‌కు చెందిన ముఖ్య నాయకుడు బి.వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యలు తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల రాంగ్ ఫీడింగే కారణమా ?

సింగరేణిలో టిబిజికెఎస్ యూనియన్ ప్రభావం ఎంత

కోల్‌బెల్ట్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో 25లక్షలకు పైగా ఓటర్లు

సింగరేణి కార్మికులు, వారి కుటుంబీకుల ఓట్లు 2లక్షల లోపే

పది శాతం కూడా లేని ఓట్లను ఓటమికి కారణంగా పేర్కొనడం ఏమిటి ?

కరీంనగర్ - తిరుపతి రైలు వారానికి నాలుగు రోజుల్లో నడిపేందుకు

## రైల్వే శాఖ సిద్ధం

ఎంపీ బండి సంజయ్ కుమార్

2 లో..



**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ నుంచి తిరుపతి వెళ్లే రైలు ఇకపై వారానికి నాలుగు రోజులపాటు నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధమైందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలియజేశారు. ప్రస్తుతం వారానికి రెండు సార్లు ఆదివారం, గురువారం మాత్రమే నడిచే ఈ రైలు ఇకపై వారంలో నాలుగు రోజులపాటు నడవనున్నట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు. బండి సంజయ్ శుక్రవారం న్యూఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ శ్రీవైష్టవ్‌ను కలిసి రైల్వే పెండింగ్ పనులకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు వివరించారు.

## టెన్త్ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

\- డీఈఓ జనార్దన్ రావు




16లో...

## ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించాలి

\- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్నికల వ్యయ వివరాలను సకాలంలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణె అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఎన్నికల వ్యయ వివరాలపై సమీక్షించారు.

16లో...



# కరీంనగర్ - తిరుపతి రైలు వారానికి నాలుగు రోజుల్లో నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధం

మొదటి పేజీ తరువాయి..



కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలు ప్రయాణీకులతో విపరీతమైన రద్దీ ఏర్పడినందున, వారానికి 4 రోజులపాటు పొడిగించాలని బండి సంజయ్ మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. దీంతో సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారులను ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆది, గురువారాల్లో మాత్రమే నడుస్తున్న ఈ రైలును మరో రెండు రోజులు పొడిగిస్తున్నట్లు ప్రకటించారని అన్నారు. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశాలను సమీక్షించిన అనంతరం రెండు, మూడు రోజుల్లో ఏయే రోజు రైలును నడపాలనే దానిపై అధికారులు ప్రకటన చేస్తారని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల ప్రజల ఆకాంక్ష మేరకు కరీంనగర్ - హసన్ పర్తి కొత్త రైల్వే లైన్ కోసం ఫైనల్ లొకేషన్ సర్వే పనులు వెంటనే పూర్తి చేసి కొత్త రైల్వే లైన్ పనులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా బండి సంజయ్ రైల్వే మంత్రిని కోరినట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి సైతం వ్యాపారులు, సామాన్య ప్రజలు నిత్యం జమ్మికుంటకు రాకపోకలు కొనసాగిస్తుంటారని, వారి సౌకర్యార్థం పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను జమ్మికుంట స్టేషన్‌లో ఆపే(హాల్ట్) విధంగా చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ రైల్వే మంత్రిని కోరారని తెలిపారు. అందులో భాగంగా సికింద్రాబాద్ నుండి వెళ్లే గోరక్ పూర్ ఎక్స్‌ప్రెస్(12590-89), యశ్వంతపూర్ నుండి గోరక్ పూర్ ఎక్స్‌ప్రెస్(12592-91), హైదరాబాద్ నుండి న్యూఢిల్లీ వెళ్లే తెలంగాణ ఎక్స్‌ప్రెస్(12723-23), సికింద్రాబాద్ నుండి పాట్నా వెళ్లే దానాపూర్ ఎక్స్‌ప్రెస్(12791-92), చెన్నై నుండి అహ్మదాబాద్ వెళ్లే నవజీవన్ ఎక్స్‌ప్రెస్(12656-55) రైళ్లను జమ్మికుంట స్టేషన్‌లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన రైల్వే మంత్రి సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆయా రైళ్లను జమ్మికుంట స్టేషన్‌లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పెద్దపల్లి-నిజామాబాద్ రైల్వే లైన్‌కు సంబంధించి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారి దుర్వాసన వెదజల్లుతుండటంతో ప్రజల నుండి అనేక ఫిర్యాదులొస్తున్నాయని మంత్రి వివరించనని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని 11ఎ, 16ఎ, 26, 101, 123ఎ, 134ఎ, 140ఎ, 164, 175ఎ, 775ఎ వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి(ఆర్‌యుబీ) డ్రైనేజీలను మంజూరు చేయాలని బండి సంజయ్ మంత్రిని కోరానని చెప్పారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..




- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** విద్యార్థి దశలో విద్యతోపాటు క్రీడారంగాల్లో వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్(ఎస్సీ) పాలిటెక్నికల్ కళాశాలలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ 2023-24లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం 11 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ స్వాగతాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం క్రీడలలో పాల్గొన్న ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. విద్యార్థి దశలో ఉన్నప్పుడు విద్యతో పాటు క్రీడారంగాల్లో, వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా భవిష్యత్తులో ఉద్యోగిగా మంచిస్థానాన్ని చేరుకున్న క్రమంలో సులువుగా నాయకత్వం వహించేలా మిమ్మల్ని ముందు నిలబెడతాయని అన్నారు. క్రీడలలో క్రీడాకారులుగా హృదయపూర్వకంగా పూర్తి నిబద్ధతతో పాల్గొని విజయాలను సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తనకు క్రీడలలో ఎటువంటి అనుభవం లేకపోయిన పాఠశాల స్థాయిలో నిర్వహించే మార్చి ఫాస్ట్‌లో మాత్రం చురుకుగా పాల్గొనే దానిని అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రస్తుతం మన వయస్సుకున్న ఎక్కువ అనుభవం ఉన్న అధ్యాపక బృందం ఉందని, వారు మీ పూర్తి జీవితానికి కావాలసిన పాఠాలను నేర్పిస్తారని ఆమె అన్నారు. విద్యార్థి దశ పూర్తిచేసుకున్న తరువాత ఉద్యోగ అవకాశాలలో ప్రధానంగా విద్యతోపాటు క్రీడలతో చూపిన ప్రతిభను కూడా పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. క్రీడలు మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, మహిళలు వారిని వారు సంరక్షించుకోవడానికి మానసిక, శారీరక దృఢత్వానికి పురుషుల కన్నా ఎక్కువ క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందించుకోవడంలో క్రీడలు తోడ్పడుతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో చివరగా కలెక్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ షీల్డ్‌ను అందించి సత్కరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడాకారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు జి.అప్పారావు, బి.రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోల్‌బెల్ట్ ఏరియాలో అసెంబ్లీ ఎన్నికలు ఒక పరిశీలన

మొదటి పేజీ తరువాయి..




సింగరేణిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోటీ చేయనప్పుడు తాము పదవుల్లో ఉండి ఏం లాభమని, అందుకే తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సింగరేణి విస్తరించి ఉన్న కోల్‌బెల్ట్‌కు సంబంధించిన 11 అసెంబ్లీ నియోజక వర్గాలలో 25లక్షల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. ఈ ఓటర్లలో సింగరేణి కార్మికులు 39వేల మంది, వారి కుటుంబీకులు మరో లక్ష 50 వేల పైచిలుకు అందరూ కలిపితే మొత్తం రెండు లక్షల వరకు మాత్రమే సింగరేణి ఓటర్లు ఉండే అవకాశం ఉంది. సింగరేణి కార్మికులు, వారి కుటుంబీకుల ఓట్లను 11 అసెంబ్లీ నియోజక వర్గాలలో కేవలం 10 శాతంగానే గుర్తించాల్సి ఉంది. కేవలం 10శాతం ఓట్లను తమ ఓటమికి కారణంగా పేర్కొనడం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేల అవివేకాన్ని తెలియజేస్తుంది. కోల్‌బెల్ట్‌లో బిఆర్ఎస్ పార్టీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయి. ఎమ్మెల్యే అవినీతి అక్రమాలు, ఇసుక, బూడిద, ఆర్ఎఫ్‌సిఎల్ కుంభ కోణం, మహిళలను వేధించడం, ఇతర అనేక కారణాలతో ఎమ్మెల్యేపై వ్యతిరేకత ఉండటం వల్ల వారు ఓటమి పాలు కావడానికి కారణమైంది. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న టిబిజికెఎస్ యూనియన్ నాయకులు సైతం పైరవీలకే పరిమితమయ్యారనే విమర్శలు ఉన్నప్పటికీ సింగరేణి సంస్థలో అనేక హక్కులను సాధించడం ద్వారా కార్మికుల్లో పూర్తి స్థాయిలో వ్యతిరేక లేకుండా ఉంది. సింగరేణిలో ఒక వెలుగు వెలిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని ఈ సారి పోటీ నుంచి తప్పించడం సరైన చర్య కాదని విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తలోదారి చూసుకుంటుండటంతో రానున్న రోజుల్లో బిఆర్ఎస్ లాంటి రాజకీయ పార్టీలకు గడ్డు పరిస్థితులు ఎదురవుతాయని కూడా భావిస్తున్నారు.

# వివేకానంద విద్యానికేతన్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్‌నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థలో ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన గణిత దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. వేడుకలో చిన్నారులు విభిన్నంగా తయారుచేసిన వివిధ గణిత నమూనాలు, వర్కింగ్ మోడల్స్, పజిల్స్‌తో వారి ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. వేడుకల్లో పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ సొగాని కొమురయ్య జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ నిత్యజీవితంలో మారుతున్న ఆధునిక ప్రపంచంలో ప్రతి రంగంలో గణితం వాటి ప్రక్రియల వినియోగం తప్పనిసరని విద్యార్థులు చిన్నప్పటినుండి గణితం పట్ల భయాన్ని వదిలి ఇష్టంగా బేసిక్స్‌పై పట్టు సాధించాలన్నారు. గణితంలో ఖచ్చితత్వం, తార్కిక ఆలోచన, వివిధ ప్రక్రియల మధ్య కార్య కారణ సంబంధాలను విద్యార్థులు వివేచనాత్మకంగా అలవర్చుకొని వేగంతో కూడిన సాధన చేయాలన్నారు. ఇలాంటి సాధన కలిగిన విద్యార్థులు భవిష్యత్తులో ప్రముఖ విద్యాసంస్థల్లో చదువుకొని గొప్ప ఇంజనీర్లుగా, శాస్త్రవేత్తలుగా తయారై దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రీ, ఏవో తుంగాని సంపత్, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, గణిత శాస్త్ర విభాగ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# పంటల దిగుబడి కోసం భూసార పరీక్షలు తప్పనిసరి

*చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త*




పంటల దిగుబడి కోసం భూసార పరీక్షలు తప్పనిసరి చేసుకోవాలని ఐఐఐ డైరెక్టర్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష, డాక్టర్ ప్రసాద్ రావు, జిల్లా శాఖ అధికారి విజయ భాస్కర్‌లు అన్నారు. మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో శుక్రవారం నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ఎక్స్‌టెన్షన్, ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ అధికారులు పాల్గొని డిజిటల్ సేవల ద్వారా రైతుల లాభాదాయకతను పెంపొందించే ప్రజాఎక్కల్లో భాగంగా రైతులకు అవగాహన, శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మొబైల్ అగ్రి సపోర్ట్, సర్వీస్ సేవలను అందించే వ్యాన్‌ను రైతులకు ప్రదర్శించారు. అలాగే మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకత, వాతావరణ సంబంధిత సమాచార విస్తరణ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించే సదుపాయం, వ్యవసాయంలో డ్రోన్ వద్ధతి వినియోగంపై అవగాహన, మార్కెటింగ్ సమాచార విస్తరణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. సమావేశంలో డాక్టర్ దిలీప్ కుమార్, డాట్ సెంటర్ శాస్త్రవేత్త, నాబార్డ్ అధికారి రవికుమార్, ఎల్‌డి ఎం.తిరుపతి, సంజీవరావు, హర్టికల్చర్ అధికారిణి పి.రాణి, సర్పంచ్ వాటి రాణి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఒ రమణ కుమార్, రైతులు పాల్గొన్నారు.



# 146 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం సిగ్గు చేటు

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

146 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం సిగ్గు చేటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు అన్నారు. పార్లమెంట్ సభ్యులను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం నియంతృత్వ చర్యలకు నిరసనగా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మూతికి నల్ల గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయయన మాట్లాడుతూ దుండగులను పార్లమెంట్ లోపలికి పంపిన బిజెపి మైసూర్ ఎంపీని సస్పెండ్ చేయాలని, అదేవిధంగా నోరు విప్పని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సీపల్లి రవీందర్, జ్యోతి, కల్లెపల్లి అశోక్, నాయకులు సీపల్లి దిలీప్, మొదుంపల్లి శ్రావణ్, నవీన్, మహేందర్ తదితరులున్నారు.




# విజ్జన్న కప్ విజేతలకు బహుమతులు అందజేత

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్నటువంటి విజ్జన్న కప్ షటిల్ పోటీలు ముగిసాయి. ఈ టోర్నమెంట్ లో మూడు మండలాల స్థాయిలో పోటీలు నిర్వహించగా వివిధ గ్రామాల నుండి చాలా మంది క్రీడాకారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని కనబరిచారు. ఈ టోర్నమెంట్ లో డబుల్స్‌లో మొదటి బహుమతిగా గర్రెపల్లి గ్రామానికి చెందిన అజయ్, సంతు, ద్వితియ బహుమతిగా కొమిర గ్రామానికి చెందిన సతీష్, సుబ్బు, సింగిల్స్‌లో మొదటి బహుమతి సుల్తానాబాద్ గ్రామానికి చెందిన అజయ్, రెండవ బహుమతిగా కొమిర గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి లు కైవసం చేసుకున్నారు. ఉప సర్పంచ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే విజయ రమణారావు రాగా, గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే రావాల్సి ఉండగా అసెంబ్లీ సమావేశాల వల్ల రాకపోవడంతో ఉప సర్పంచ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కొమిర గ్రామ ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి, సూత్రాల రవి, గోలి నాగరాజు, లింగాల కిషన్ రెడ్డి, మూల సంపత్ రెడ్డి, నీటి సంఘం మాజీ చైర్మన్ కొత్తిరెడ్డి రాజిరెడ్డి, హనుమాన్ యూత్ సభ్యులు, యువకులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భవిష్యత్ కార్యాచరణపై టిబిజికెఎస్ శ్రేణుల సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధి వకీలుపల్లి గని ఆవరణలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి ఎనివాస్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిబిజికెఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలియజేస్తూ, టిబిజికెఎస్ ద్వారా అనేక హక్కులు సాధించామని, పై నాయకత్వం మద్దతు తెలుపకున్న స్థానికంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంఘం గెలుపునకు కృషి చేస్తాయని తెలిపారు. అనంతరం వైస్‌ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సంఘం పోటీలో ఉంటుందని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆర్జీ 2లో భారీ మెజారిటీతో టిబిజికెఎస్ గెలువబోతుందని అన్నారు.

# కళాకారుల బృందం అవగాహన ప్రదర్శన

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని మైదంబండ, పోతారం గ్రామాల్లో మహాలక్ష్మి పథకంలోని ఆరోగ్య శ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంపుపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం పాటల ద్వారా, మాటల ద్వారా శుక్రవారం అవగాహన కల్పించారు.కళాకారులు ఇల్లందుల మల్లేష్ గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, కొండ్ర వెంకన్న గౌడ్, గుండ్ల స్నేహలత, సలేంద్ర రాజన్న, నారగోని సరిత, కన్నూరి రేణుక, శ్రీవల్లి పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎంపి వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ దగ్గర పేదల పెన్నిధి " (కాక) వెంకటస్వామి " 9వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, నాయకులు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అణగారిన వర్గాల ప్రతినిధి, అట్టడుగు పేదల పెన్నిధి జాతీయ స్థాయిలో పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతారని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాక వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్రె లక్ష్మారెడ్డి, సామ రాజేందర్, పల్లపు కొమురయ్య, మామిడిశెట్టి శంకరయ్య, జంగం కొమురయ్య, గ్యారవేణి రమేష్, ముత్యాల తిరుపతి, కనుకుంట్ల కనకయ్య, తుంగని అశోక్, ఆసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ సౌత్ జోన్ సెలక్షన్ ట్రయల్స్ పురుషులు, మహిళల విభాగంలో ఈ నెల 30న విక్టరీ ప్లే గ్రౌండ్ కోటి హైదరాబాద్‌లో జరుగనున్నాయని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బాషబోయిన వాసు తెలిపారు. జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 24న ఉదయం 9గంటలకు గోదావరిఖని ప్రభుత్వ పిజి అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల క్రీడాకారులు 891988511లో సంప్రదించాలని ఆయన సూచించారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో మాథ్స్ ఫేర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత నమూనాల ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి మండల విద్యాధికారి సురేంద్ర కుమార్ హాజరై రిబ్బన్ కట్ చేసి మాథ్స్ ఫేర్‌ను ప్రారంభించి, రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసిన అనంతరం మాట్లాడారు. ఇలాంటి గణిత ప్రదర్శనలు నిర్వహించడం వల్ల పిల్లల మధ్య సమన్వయం, పరికరాల తయారీలో నైపుణ్యం, విషయ పరిజ్ఞానం పెరుగుతాయని అన్నారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం మనమందరం గర్వించగద్ద విషయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ సంఖ్య అయిన 1729ని ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకుంది. గణిత ప్రదర్శనలో పలు నమూనాలు రూపొందించి విజయవంతంగా ప్రదర్శించిన విద్యార్థినీ, విద్యార్థులను, కృషి చేసిన గణిత టీచర్స్ రజీయుద్దీన్, నాసియా, రమ్యశ్రీలను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, నవీన్, స్రవంతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి బిజెపి ఎంపీ టికెట్ ఇవ్వాలని వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని మంథని బిజెపి పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి అధిష్టానాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో తన అనుచరులతో కలిసి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు, జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్‌లను కలిసి పార్టీ ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు ఇచ్చారు. అధిష్టానం ఈ సారి మారుమూల ప్రాంతమైన మంథని నియోజక వర్గానికి ఎంపీగా అవకాశం కల్పించాలని కోరారు. కార్మికుని బిడ్డగా, కార్మిక క్షేత్రంలో కార్మికులు, వ్యవసాయ ఆధారిత క్షేత్రంలో రైతులు, ప్రజలు, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. గతంలో వామపక్ష విద్యార్థి సంఘంలో రాష్ట్ర స్థాయి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై అలుపెరగని సమరశీల పోరాటాలు నిర్వహించానని తెలిపారు. బిజెపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును తూచా తప్పకుండా పాటించి, ప్రజా సమస్యలపై పోరాటాలు చేశానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల సాగర్, గుంటుపల్లి గురువేష్, సురేందర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు చేరిక

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పూదరి మధునయ్య, బిఆర్ఎస్ నేత కర్ర రామ్ గోపాల్ రెడ్డి, హరీష్ తో పాటు మరో ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల స్వగృహానికి వెళ్ళగా ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# అధికార పక్షం... విపక్షం కార్మిక వ్యతిరేకులే

- సింగరేణి రాజకీయుల చేతిలో బందీ అయింది
- ఓపెన్ కాస్ట్ 5 గనిలో హెచ్ఎంఎస్ గేట్ మీటింగ్
- కార్మిక వ్యతిరేక శక్తులను తిప్పికొట్టండి
- హెచ్ఎంఎస్ రామగుండం రీజియన్ ఉపాధ్యక్షులు తోట వేణు



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బొగ్గు గనులపై కార్మిక సంఘాల ప్రచారం జోరందుకుంది. జాతీయ కార్మిక సంఘం హిందూ మజ్దూర్ సభ అనుబంధ సింగరేణి మైనర్స్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ హెచ్ఎంఎస్ శుక్రవారం నాడు ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా గేట్ మీటింగ్ నిర్వహించింది. 5వ గని ఫిట్ సెక్రటరీ గౌహర్ బేగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎం ఈడబ్ల్యూయు అధ్యక్షులు జక్కుల నారాయణ, రామగుండం రీజియన్ వైస్ ప్రెసిడెంట్ తోట వేణు, బాధ్యులు ఎండి. ఖయ్యూం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట వేణు మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని, గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వ సింగరేణి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు మరోసారి కార్మికులను మోసం చేయడానికి జట్టుగా బయలు దేరారని, కార్మికులు ఈ అవకాశ వాదులను తిప్పికొట్టాలని సూచించారు. ఎఐటియుసి, ఐఎన్ టియుసి నాయకులు మిలాఖత్ అయ్యారని, మాజీ గుర్తింపు సంఘం టిబిజికెఎస్ శ్రేణులు అస్త్ర సన్యాసం చేసి అధికారం ఎక్కడ ఉంటే అక్కడ అనైతికంగా ఎఐటియుసి పక్షాన చేరి కొత్త సీసాలో పాత సారాగా కార్మిక లోకాన్ని వంచించేందుకు సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తరాజు గుర్తుకు ఓటు వేసి హెచ్ఎంఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ శ్రేణులు దూస రాంమోహన్, రాయమల్లు, సహదేవ్, గుడూరు క్రిష్ణ, కనకయ్య, సురేష్ తదితరులున్నారు.

## ఘనంగా మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 9వ వర్ధంతి వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి(కాక) 9వ వర్ధంతి వేడుకలు వివేక్ యువసేన అధ్యక్షులు పాతకుల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధూళికట్ట సింగిల్ విండో ఛైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు పాల్గొని వెంకటస్వామి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారవేణి మహేం దర్ ,చింతమల్ల రాములు, పాతకుల ప్రణయ్, ఎండి రఫీక్, చింతమల్ల నాగరాజు, ఎండి సమీర్‌పాషా, చింతమల్ల సంపత్, పాతకుల నితిన్, నల్లల సంతు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

- మానకొండూర్ సిఐ రాజ్‌కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త.



పల్లెల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మానకొండూర్ సిఐ మాదాసు రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్ది, పోచంపల్లి, వన్నారం, చెంజర్ల గ్రామాలలో కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు స్పెషల్ టీం ఆధ్వర్యంలో బెల్ట్‌షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. మానకొండూర్ సిఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పలు గ్రామాలలోని బెల్ట్‌షాపుల్లో తనిఖీలు నిర్వహించగా, వెల్ది, చెంజర్ల, వన్నారం, పోచంపల్లి గ్రామాలలోని బెల్ట్ షాపు నలుగురు నిర్వాహకుల ఇళ్లల్లో దాడులు చేయగా, సుమారు 20వేల రూపాయల మద్యం పట్టుకున్నామని, పట్టుబడిన మద్యాన్ని స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. మండలంలోని గ్రామాలలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ టీం పోలీసులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు వాణి ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని రైతు మోతె శ్రీహరి వ్యవసాయ క్షేత్రంలో సేంద్రీయ ఎరువులతో పండే పంటలను వివరిస్తు విద్యార్థులకు అవగాహన కల్పించారు. సేంద్రీయ ఎరువుల తయారి విధానాన్ని విద్యార్థులకు వివరించారు. తద్వారా వచ్చే పంటలపై రైతు ద్వారా వివరింపచేశారు. ఇట్టి కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు బిక్షమయ్యలతో గ్రామ రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పోతుగల్ గ్రామంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.




ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు అధ్యక్షతన గణిత ఉపాధ్యాయులు క్రిష్ణమాచారి కౌన్ బనేగా జ్ఞానపతి అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రతి ప్రశ్నకు 10 రూపాయల బహుమతితో ప్రారంభించి, ఎక్కువ మొత్తంలో బహుమతి రూపంలో డబ్బులు గెలుచుకున్నారు. చార్ట్స్, వర్కింగ్ మ్యాడల్స్, గణిత మాద్యూల్స్, గణిత రంగ వల్లికలు, శ్రీనివాస రామానుజన్ చిత్ర పటాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారధి ఫౌండేషన్ సహకారంతో బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## రెండవ రోజు సాగిన శ్రీదత్తాత్రేయ పారాయణం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయి బాబా ఆలయంలో శ్రీదత్తాత్రేయ పారాయణం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయంలో పారాయణం గణపతిపూజ, పుణ్యా హవచనం, అనఘాష్టమీ వ్రతం, దత్తాత్రేయ స్వామి విశేష అభిషేకం, దత్తహోమం నిర్వహించారు. ఈ దత్తాత్రేయ పారాయణంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ఈఓ అనూష, నిర్వాహకులు రజినీకాంత్, రంజిత్, చిదురాల భూమయ్య, పలువురు అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిసెంట్ పాఠశాలలో ఘనంగా గణిత ఉత్సవ వేడుకలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, ఇప్పలపల్లి గ్రామ శివారులో




ఉన్న క్రిసెంట్ పాఠశాలలో శుక్రవారం రోజున గణితపితామహుడు శ్రీనివాస రామానుజం పుట్టినరోజు పురస్కరించుకొని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణితంకు సంబంధించిన మెలకువలు, నైపుణ్యాలు, కృత్యాలు చార్టురూపంలో ప్రాజెక్ట్ రూపంలో డ్రాయింగ్ వేసి సందర్శకులకు వివరించి అబ్బురపరచారు. ఈ కార్యక్రమంలో క్రిసెంట్ పాఠశాల అధినేత సయ్యద్ వజాహతుల్లా ఆయాష్ హాజరై విద్యార్థులు చేసిన కృత్యాలను చూసి అభినందించారు. తదనంతరం గణితంకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ నసీర్ మాట్లాడుతూ రామానుజన్ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా గణితంలో మెలకువలు నేర్చుకొని భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాఫర్, నిహారిక, ఖైరి రాజు వీరు, నాజిమ్, ఆలీ, పద్మజ, మౌనిక, రమాదేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్బితం గ్రామంలోని గౌరీ గుండాల జలపాతాన్ని సందర్శించిన సిఐ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలోని గౌరీ గుండాల జలపాతాన్ని శుక్రవారం పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్, పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగయ్య, సర్పంచ్ చుంచు సదయ్యలు సందర్శించి, పరిశీలించారు. రాబోయే సంవత్సరం వర్షాకాలంలో జలపాతాన్ని చూసేందుకు ఎవరినీ అనుమతించబోమని తెలిపారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో జలపాతాన్ని చూసేందుకు యువకులు, పర్యాటకులు ఇక్కడికి అధిక సంఖ్యలో విచ్చేస్తుంటారని, గతంలో జలపాతం వద్ద కొందరు యువకులు ప్రమాదాల బారిన పడ్డారని, ప్రమాదాలకు గురి కాకుండా ఇక్కడ రక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ పాలనలోనే దేశం అభివృద్ధి,సుభిక్షం

**-పార్లమెంట్‌లో ఎంపిల సస్పెన్షన్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకుల నిరసన దీక్ష**
**-ఇందిరాభవన్ నుండి తహశీల్ చౌరస్తా వరకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకుల ర్యాలీ**
**-దాడిపై నిలదీస్తే అణచివేత ధోరణి**
**-రామమందిరం కోసం ఎల్‌కె అద్వానీ కృషి**
**-నిరుపేదల ఖాతాలో 15 లక్షలు ఏవి అని నిలదీత**
**-పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :









కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం అభివృద్ధితో పాటు, సుభిక్షంగా ఉన్నదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొ న్నారు. పార్లమెంట్ ఎంపి లను సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ నుండి కాంగ్రెస్ జెండాలు పట్టుకొని,తహశీల్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి,ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ సమగ్రత కాపాడేందుకు ఇందిరాగాంధీ ప్రాణ త్యాగం చేశారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంట్‌లో స్మోక్ బాంబ్ దాడి దేశ భద్రతకు ఒక హెచ్చరిక చేశారు.దాడిచేయడంపై నిరసన వ్యక్తం చేస్తే ప్రతిపక్ష సభ్యులను అకారణంగా సస్పెన్షన్ చేయడం దేశ చరిత్రలో నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. క్రూడాయిల్ 105 ఉన్నప్పుడు డీజిల్ 55,పెట్రోల్ 70 ఉందని అన్నారు.ఎంతమందికి ఉపాధి చూపారో శ్వేతప్రతం విడుదల చేయండని అన్నారు.యుపిఏ పాలనలో సోనియాగాంధీ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభించామన్నారు.అవినీతికి తావు లేకుండా సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు.మోడీ సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఆహారభద్రత చట్టాన్ని రూపొందించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.భారత ఆహార సంస్థ ఏర్పాటుచేసి,రైతులకు మద్దతు ధరలు కల్పించేందుకు ఇందిరమ్మ పేరు చెబితే ఎందుకు జంకుతున్నారని అన్నారు.భూసంస్కరణ చట్టం చేశారని అన్నారు.22 లక్షల ఎకరాలకు నిరుపేదలకు హక్కులు కల్పించి,ఆత్మస్థైర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.బిజెపి నాయకులు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ,మత విద్వేషాలు రెచ్చగొడు తున్నారని అన్నారు.దేశ శృంఖలాలు తెంచింది కాంగ్రెస్‌పార్టీనేనని,దేశాన్ని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ సమగ్రత కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు.ప్రపంచ శాంతి కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలు కోల్పోయారని అన్నారు.ఎల్‌కె అద్వానీ రథయాత్ర చేపట్టి రామమందిర నిర్మాణం కోసం కృషి చేశారన్నారు.ఎల్‌కె అద్వాని పేరు అయిన గుర్తు చేస్తున్నారా మోడీ ఎం చేశారు అని నిలదీశారు. భారత దేశ యువతకు ఉపాధి కల్పించనంత వరకు మోడీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. తెలంగాణలోని అన్ని లోక్‌సభ సీట్లు గెలిపించుకోవాలని అ న్నారు.ఆరు గ్యారం టీలతో పాటు మరిన్ని పథకాలు అమలు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.డిసిసి అధ్యక్షుడు,ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను పార్లమెంట్ సభ్యులు ప్రశ్నిస్తే సస్పెన్షన్ చేయడం ప్రజ్వాస్వామ్యాన్ని ఖూనీ చేశారు.మోడీ నిరుపేదల ఖాతాల్లో 15 లక్షల జమ చేస్తామని,ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట మరిచారు.ఎమ్మెల్యేగా గెలిపించారని, అందరికీ రుణపడి ఉంటానని లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన ఎంపిలను సస్పెన్షన్ చేయడం హేయమైన చర్య అని అన్నారు.మతం పేరిట ప్రజలను బిజెపి విడదీసి,చిచ్చురేపుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,బండ శంకర్,కొత్త మోహన్,కటారి చంద్రశేఖర్‌రావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మిదేవేంధర్‌రెడ్డి, గాజుల రాజేంధర్, నిశాంత్‌రెడ్డి,దుర్గయ్య,మనసు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో శుక్రవారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల స్థాయి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులు గణిత దినోత్సవం పురస్కరించుకుని గణిత విభాగంపై 119 ప్రదర్శనలు ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శ నలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులతో పాటు గణిత దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రతీ విద్యార్థిని విద్యార్థులకు సర్టీఫీకేట్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో పిన్సిపాల్ బొంది రమేష్, గణిత ఉపాధ్యాయులు చంటిబాబు, ఉపాధ్యాయులు జగదీష్, కవిత, నరసింహారాజు, ప్రభావతి, హరీష్, సురేందర్, రేణుక, రిజ్వాన్, బాలచందర్, స్వామి, మారుతి, వెంకటేష్, రవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా వేడుకలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## బ్రిడ్జీ స్టీల్ అక్రమ తరలింపుపై మండల పరిషత్ ఎదుట నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నిబంధనలకు విరుద్ధంగా లింగన్నపేట రహదారిలో కూల్చివేసిన వాగు బ్రిడ్జీ స్టీల్ అక్రమ తరలింపును నిరసిస్తు శుక్రవారం గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. తొలగించిన బ్రిడ్జీ స్టీల్‌ను తరలిస్తున్న అధికారులు మాత్రం ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్టీల్ తరలింపుపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే వారు ఫోన్ ఎత్తరని చివరకు ఎంపీడీఓకు ఫిర్యాదు చేయడానికి కార్యాలయానికి వస్తే ఉదయం 11 దాటిన అధికారులు ఎవ్వరు అందుబాటులో లేరని ఆరోపించారు. తరలించిన స్టీల్‌ను వారి నుండి రీకవరీ చేసి ప్రభుత్వానికి లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు దోసల ఉపేంద్ర, దోసల ప్రేమ్‌కుమార్, ఏడబోయిన ప్రభాకర్, నాందెడ్ అనిల్‌కుమార్, లక్కం నాంపెల్లి, దుబాసి సతీష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా పివి రావు వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మాలమహానాడు వ్యవస్థాపకులు పివి రావు 18వ వర్ధంతి వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పివి రావు, గుడిసెల వెంకటస్వామి 9వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాలల ఐక్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి బిట్ల శివ, శ్రీనివాస్ కుమార్, దోసల ఉపేంద్ర, ప్రేమ్‌కుమార్, ఏడబోయిన ప్రభాకర్, నాందేడ్ అనిల్‌కుమార్, గాదం రాములు, బండ రవి, లక్కం నాంపెల్లి దుబాసి సతీష్ తుమ్మల శంకర్, కడారి రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని మండల పరిషత్ అధికారులు

### -ఉదయం 11 దాటిన ఖాళీ కుర్చీలే దర్శనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు సమయపాలన పాటించడంలేదు. గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11గంటలు దాటిన కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఎంపీడీఓతో మొదలుకొని కార్యాలయంలో పనిచేసే ఏ ఒక్క సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యలు ఎవ్వరికి చెప్పుకునేదని కార్యాలయానికి వచ్చే వెళ్లే బాధితులు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయ పనివేళలకు సిబ్బంది అందుబాటులో లేకపోవడపై జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. సమయపాలనకు అధికారులు విధులకు హాజరయ్యే విధంగా జిల్లా ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.





# కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలి

**-అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణుల వినతి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులకు సమావేశం నుండి బహిష్కరించడం సరికాదని, ఇలాంటి చర్యలు మానుకోవాలని మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు తెలి పారు. కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన ఆదేశా నుసారం కోరుట్ల కాంగ్రెస్ నియోజ కవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, సీని యర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుల పిలువు మేరకు మెట్‌పల్లి పట్టణం లోని అంబేద్కర్ పార్క్ లోని అంబేద్కర్ విగ్రహానికి మెట్‌పల్లి పట్టణ, ఇబ్రహీం పట్నం మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో ప్రతిపక్ష సభ్యులను బహిష్కరించడం సరికాదన్నారు. ఇండియా కూటమి పక్షాన కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలన ఎత్తి చూపుతున్నందుకే ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులకు బహిష్కరించడం కేంద్రానికే అలవాటేనని ఇప్పటికైనా ఇలాంటి దిగజారుడు చర్యలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి చైతన్య, కార్యదర్శి కంబ సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొడ్ల ఆనంద్, రంగు అశోక్, వెంకటేష్, విష్ణు, శేఖర్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవం



మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు పురస్కరించుకుని గణితశాస్త్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విధులు నిర్వహిస్తున్న గణిత శాస్త్ర అధ్యాపకులు బూర్ల హాసిని, చంద్రశేఖర్‌లను శాలువతో సన్మానించారు. అలాగే పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్, అధ్యాపకులు కె.వెంకయ్య, రాజేందర్, గట్టయ్య, అంజయ్య, మధుబాబు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ శాసన సభ్యుని పట్ల అవమానకరంగా మాట్లాడటం సరికాదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణను అసెంబ్లీలో బచ్చ అని అవమాన కరంగా మాట్లాడిన అక్బరోద్దీన్ ఓవైసి క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీటింగ్‌లో మానకొం దూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో తన గళం వినిపిస్తుంటే తోటి శాసన సభ్యులు అని గౌరవం లేకుండా బచ్చ అని ఎంఐఎం శాసన సభ్యుడు అక్బరోద్దీన్ ఓవైసీ మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఒక దళిత ఎమ్మెల్యే అవడం వల్లనే వారిని ఆ విధంగా మాట్లాడారని, ఇంత దురుసుగా మాట్లాడిన అక్బరుద్దీన్ ఓవైసీ కవ్వంపల్లి సత్యనారాయణకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అక్బరోద్దీన్ ఓవైసీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులకు ఘనంగా సన్మానం

మానకొండూర్, ప్రభాత వార్త:

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామ శ్రీ సరస్వతి విద్యాలయంలో శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులైన రేదపాక ఆంజనేయులు, బొంపల్లి శ్రీనివాస్, లోకిని శేఖర్ ముగ్గురు పూర్వ విద్యార్థులు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగిపల్లి ఎంపిటిసి, కేంద్ర సెన్సార్ బోర్డ్ మెంబర్ రంగు భాస్కరాచారి పాల్గొని ఆ ముగ్గురికి యువకులకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా రంగు భాస్కరాచారి మాట్లాడుతూ.... యువకులు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముందుగా శ్రీ సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



## కళాకారుల బృందం అవగాహన ప్రదర్శన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని మైదంబండ, పోతారం గ్రామాల్లో మహాలక్ష్మి పథకంలోని ఆరోగ్య శ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంపుపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం పాటల ద్వారా, మాటల ద్వారా శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు ఇల్లందుల మల్లేష్ గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, కొండ్ర వెంకన్న గౌడ్, గుండ్ల స్నేహలత, సత్యేంద్ర రాజన్న, నారగోని సరిత, కన్నూరి రేణుక, శ్రీవల్లి పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 9వ వర్ధంతిని



రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కాలనీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా అని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, అక్బర్ అలీ, ఎట్టం క్రిష్ణ, అక్రమ్, దశరథం గౌడ్, మార్కండేయ, పోగుల వీరారెడ్డి, ప్రభాకర్ గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు హరిహర నాయక్ తదితరులున్నారు.

## మల్లాపూర్ సొసైటీ చైర్మెన్‌పై డైరెక్టర్ల అవిశ్వాసం....?

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని సొసైటీ 16 గ్రామాలకు సేవలందిస్తున్న తరుణంలో మండలంలో రాజకీయా సమీకరణాలు వేగంగా మారబో తున్నాయని మండల ప్రజలు చర్చించుకున్నట్లు సమాచారం. మల్లాపూర్ సొసైటీ చైర్మెన్‌పై అవిశ్వాసానికి పలువురు డైరెక్టర్లు సిద్ధమైనట్లు సమాచారం. ఈ మేరకు డిసిఓ సత్యనారాయణగౌడ్‌ను సంప్రదించినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు డైరెక్టర్లు అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు చర్చ జరుగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా చైర్మెన్ పీఠాన్ని దక్కించుకోవాలని పావులు కదుపుతున్నట్లు వినికిడి. కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికి మల్లాపూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తప్పదని మండల వ్యాప్తంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నట్లు సమాచారం.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి మారు సాయిరెడ్డి అధ్యక్షతన నేడు (శనివారం) జరగనున్నట్లు ఎంపిడిఓ భీమేష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

## రైతు బంధు విడుదల చేయాలని వినతి

రాయికల్, ప్రభాతవార్త

యాసంగి పంట పెట్టుబడికి డబ్బులు విడుదల కాకపోవడంతో సన్న, చిన్నకారు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని రైతుబంధు విడుదల చేయాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



# తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం

**జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రైస్తవులకు దుస్తులను పంపిణి చేయడం జరుగుతుందని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భేతేస్తా చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ బట్టలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమ కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. పండగ పూట ప్రతి మతస్థుడు సంతోషంగా ఉండాలని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పండగ కానుక ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, ఆర్డివో అనందర్, మైనార్టి ఆఫీసర్ సర్వర్ చర్చి పాస్టర్ శ్యామ్ కల్వల తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ స్థాయి పోటీలలో సత్తాచాటిన జమ్మికుంటకు చెందిన వల్పిరెడ్డి మనశ్వీత

జమ్మికుంట, ప్రభాత వార్త:

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల జరిగిన జోనల్ స్థాయి ఆటల పోటీలలో ఘట్‌కేసర్ విజ్ఞాన్ ప్రభోధనంద ప్రశాంతి నికేతన్ విద్యార్థులు తమ సత్తాచాటారు. ఈ క్రీడా పోటీల్లో జమ్మికుంట పట్టణానికి చెందిన వల్పిరెడ్డి శ్రీనివాస్ కూతురు వల్పిరెడ్డి మనశ్వీత 8వ తరగతి కాగా 1600 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ విజేతగా నిలిచారు. విషయం తెలుసుకున్న జమ్మికుంట పట్టణ విద్యాభిమానులు, క్రీడాభిమానులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యావేత్తలు మనస్వీతను అభినందించి భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని బంగారు పతకాలు ఎన్నో సాధించాలని అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ రాణి రుద్రమదేవి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించినట్లయితే విద్యార్థుల భవిష్యత్తు బంగారు మయమవుతుందని అలాగే విద్యార్థుల్లో మంచి నడవడికతో దేహదారుఢ్యము పెంపొందించుకునే వీలు కలుగుతుందని ఆమె విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. క్రీడా పోటీల్లో విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులను అభినందించి వారికి మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ ప్రభోధానంద ప్రశాంతి నికేతన్ ఘట్‌కేసర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ ఐ. శ్రీనివాస్, పిఈటి వీరేష్, బాలికల పిఈటి ప్రవళిక, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

# వికాస్ డిగ్రీ పిజి కళాశాల అధ్వర్యంలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ 21, ప్రభాతవార్త :



పట్టణంలోని వికాస్ డిగ్రీ కాలేజి అధ్వర్యంలో శుక్రవారం రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం గణిత అధ్యపకులను శాలువతో ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ నామపురం దేవరాజు, వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ భద్రత వైఫల్యం పై చర్చ జరపాలి

**కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పార్లమేంట్ భద్రత వైఫల్యం పై చర్చలు జరుపాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమేంట్ అఘంతకుల చర్యలు తీసుకోవాలని పార్లమేంట్ సభ్యులు మాట్టాడితే వారిని సస్పండ్ చేయడం సరికాదని అన్నారు. బిజేపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎదో మాట్లాలు మాట్లాడుతూ గెలుపోందలని చుడడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యానారయణ, సంగీతం శ్రీనివాస్, ఉమేష్ రావు, సూర దేవరాజు, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, శివప్రసాద్, పూర్మణి లింగరెడ్డి, గడ్డం నర్సయ్య, కాముని వనిత, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



ప్రముఖ ప్రఖ్యాత విశ్వ మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి, మ్యాథమెటిక్స్ డేని పురస్కరించుకుని మండలంలోని గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి ఘనంగా మ్యాథమేటిక్స్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల ప్రదర్శనలతో వారి ప్రతిభను కనబరిచారు. అలాగే విద్యార్థుల మేథోశక్తిని పెంపొందించే దిశగా విద్యార్థులకు మ్యాథ్స్ క్విజ్ కాంపిటీషన్స్, గణిత ముగ్గులు పోటీలు, గణితం సంబంధించిన ఎగ్జిబిషన్స్ నిర్వహించి విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్‌ఎల్సి పాల, ప్రిన్సిపాల్ చైతన్య, గణిత ఉపాధ్యాయ బృందం జయశ్రీ, స్వాతి, అనిత, సమ్మయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప శోభాయాత్ర

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం అయ్యప్ప శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి గంగాడి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప విగ్రహాలతో పుర వీధుల గుండా డప్పుచప్పుళ్ళ మధ్య డీజే సౌండ్లతో అయ్యప్ప భక్తులు, గ్రామ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. గ్రామప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్పంచ్ సౌజన్య తిరుపతి రెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి, రామగిరి సంపత్, బుర్ర సాయి, మద్దుల సంపత్, నల్ల సమ్మిరెడ్డి, వంగల శ్రీనివాస్ రెడ్డి, మడుగురి తిరుపతి రెడ్డి, నల్ల రాజిరెడ్డి, రవి యాదవ్, రమేష్, అశోక్ రెడ్డి, మురారి, రాజ్ కుమార్, నల్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజం జన్మదిన వేడుకలు

గంగాధర, ప్రభాతవార్త.





గంగాధర మండలంలోని లక్ష్మిదేవిపల్లి నరేంద్రవిద్యాలయం హైస్కూల్‌లో గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుం జన్మదిన వేడుకలు శుక్రవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ విద్యార్థులకు గణితంపై పోటీలు నిర్వహించగా ప్రాథమిక స్థాయి వద్యార్థులు గణితం సంబందించిన ప్లేకార్డులతో ప్రదర్శించారు. పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి శ్రీనివాస రామానుజం మంచి పట్టు సాధించాడని అన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ఇంటర్‌స్థాయిలో గణితాన్ని చదివాడని అన్నారు. పట్టుదల ఉంటే దేనినైనా సాధింవచ్చు అనే దానికి నిదర్శనం అన్నారు. ఆ సందర్బంగా గణిత ఉపాధ్యాయులు పరిక్ష నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. పాఠశాల ఆద్యాపక బృందం జి.రీనా, జి.సునిత, టి.అరుణ్, డి.కరుణాకర్, నాగజ్యోతి, లావణ్య, ఆర్.తిరుపతి, వై తిరుపతి, మణి తిరుపతి, త్రిష్మా, ప్రతిభ, సిహెచ్ పవణ్, పి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలోని పలువురు లబ్దిదారులకు శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులు అందచేశారు. మండల జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ చేతుల మీదుగా పలువురు లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలుముల అంజమ్మ, ఎంపీటీసీ అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డి, రవీందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో కాలు మోపడానికి.. మున్సిపల్ చైర్మన్‌తో చర్చలు సఫలీకృతం

**- 15రోజుల్లో 10మంది కౌన్సిలర్లతో కాలు బయట పట్టడానికి రంగం సిద్ధం..?**




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలు శరవేగంగా రంగులు మారబోతున్నాయి.. మహాకవి వేమన చెప్పినట్లు.. తెప్పలుగా చెరువు నిండిన.. కప్పలు 10వేలు జేరు కదరా సుమతి అన్నట్లుగా రాష్ట్రంలో ఏ పార్టీలో అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉన్న బలగానికే.. అన్ని హంగులు సమకూరుతాయి. ఇది కలియుగ ధర్మంగా మారిపోయింది.. అలాంటిదే ఎన్నికలు జరిగి నెల రోజుల కావస్తుండడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ఆవిశ్వాస తీర్మాణాలు పెట్టి, చైర్మన్లు కావడానికి రెండు మున్సిపాలిటీల పరిధిలో పలువురు చైర్మన్‌గిరిపై కన్నువేసి ఆసక్తి ఉన్న నేతలు ఇప్పటికే మున్సిపాలిటీ కౌన్సిలర్లతో మంతనాలు జరిపి, ఆవిశ్వాసానికి రంగం సిద్దం చేసుకుంటున్నారు. రెండు మున్సిపాలిటీలలో ఎవరికో ఆవిశ్వాస తీర్మాణం ఎదుర్కోని, ఇంక సంవత్సర కాలం ఉన్న ఈ కాలపరమితిలో చైర్మన్‌గిరిని చేజార్చుకోలేక నియోజకవర్గంలోని ఒక మున్సిపాలిటీకి చెందిన చైర్మన్ శుక్రవారం హైద్రాబాద్‌లో రాష్ట్ర క్యాబినేట్ మంత్రితో భేటి అయి, ఆయన కాన్వాయి కారులోనే ప్రయాణించి, మంతనాలు జరిపి, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి జరిపిన చర్చలు సఫలికృతమయినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది...? ఆ మున్సిపాలిటీ చైర్మన్‌తో పాటు మరో 10-15 మంది కౌన్సిలర్స్‌ను తన వెంట తీసుకుని, అధికార కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి మార్గం సుగమనమయింది. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కాలు మోపడానికి 15రోజుల గడువు ఆ మున్సిపల్ చైర్మన్ సదరు మంత్రివర్యుల వద్ద కోరినట్లు తెలిసింది. 2024 కొత్త సంవత్సరంలో జనవరి మొదటి వారంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని, ఆ మున్సిపాలిటీలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడానికి చైర్మన్ ఆయన అనుచర కౌన్సిలర్లు సమాయత్తం అవుతున్నట్లు తెలియవచ్చింది. 2004 సంవత్సరానికి ముందు ఉన్న పరిస్థితులను 2024 సంవత్సరంలో నియోజకవర్గంలో ప్రతిబింబించడానికి ప్రణాళికలు రూపొందించనట్లు తెలుస్తుంది. 2004 నుండి 2023 నవంబర్ 30వరకు హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ 20సంవత్సరాల పాటు ఏక చక్రధీపత్యంగా నియోజకవర్గంలో బిఆర్ఎస్ గాలి నలువైపుల వీచింది. 1980నుండి నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో బిజెపి పార్టీలో ఉన్న నేతలు ఆ పార్టీలోనే చెక్కు చెదరకుండా తమదైన శైలిలో ముందుకు సాగగా, కాంగ్రెస్ పార్టీలో సైతం, నాటి తెలుగుదేశం పాలన నుండి, మొన్నటి బిఆర్ఎస్ పాలన వరకు కాంగ్రెస్‌లోనే కొంత మంది నేతలు వారి ఉనికికి భంగం వాటిల్లకుండా కొనసాగారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి కుప్పలు, తెప్పలుగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్‌లో 20సంవత్సరాల పాటు వారిదైన శైలిలో అధికారాన్ని చలాయించారు. ఇప్పుడు పరిస్థితులు రాజకీయ పరంగా తారుమారు కావడంతో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీ స్థానాలు గెలుపొంది, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో కింది స్థాయిలో ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్లు, మండల పరిషత్ ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, సింగిల్ విండోల అధ్యక్షులు, నీటి సంఘాల అధ్యక్షులు, రైతు సంఘాల నాయకులు, పార్టీల జిల్లా, మండల, గ్రామస్థాయి నేతలు సైతం రాజకీయాలలో వారి క్షేత్ర పరిధిలో అధికారం ఉండాలంటే.. అధికార పార్టీలో ఉంటేనే మనుగడ సుసాధ్యం అవుతుంది. లేనిపక్షంలో అటుపోట్లతో, ఆర్థిక ఇబ్బందులతో, అభివృద్ధి పనులకు ఆమడ దూరంలో ఎన్నో ప్రతిబంధకాలను అదిగమించవల్సి వస్తుందన్న భావనలో పలు రాజకీయ పార్టీల నేతలు ఇప్పుడు పార్టీల రంగులు మార్చి అధికార పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి ఎవ్వరి స్థాయిలో వారు గత 15రోజులుగా పావులు కదుపుతున్నారు. ఒక మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే 20మంది కౌన్సిలర్లతో ఫలవంతమైన చర్చలు జరిపిన కొందరు నేతలు ఆవిశ్వాస తీర్మాణానికి రంగం సిద్దం చేసుకోవడం జరిగింది. రాజకీయ ఎత్తులకు పైఎత్తులుగా సమాలోచనలు చేసిన ఆ మున్సిపాలిటీ చైర్మన్ ఎవ్వరి చేతులోను మోసపోకుండా తన అనుచరవర్గంతో అధికార పార్టీలోకి పోవడానికి పూర్తి స్థాయిలో ఆ క్యాబినేట్ మంత్రి పచ్చజెండా ఊపినట్లు తెలియవచ్చింది. దీనితో ఇక ఆ మున్సిపాలిటీలో ఆవిశ్వాస గండం తప్పిపోయినట్లే..? రానున్న నెల రోజులలో హుజురాబాద్ నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో రాజకీయాలలో అనేక మార్పులు, చేర్పులు జరగనున్నట్లు తెలుస్తుంది. 15రోజులలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి పోయే బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ ఈ తతంగం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి (డిఫిటెడ్ ఎమ్మెల్యే) ఒడితల ప్రణవ్‌బాబుకు తెలియకుండానే ఈ తతంగం అంత జరిగిపోతున్నట్లు తెలియవచ్చింది. మున్సిపల్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు పార్టీ మారడం బిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ అనే చెప్పవచ్చు..? ఇంక రానున్న రోజుల్లో ఎంత మంది బిఆర్ఎస్ పార్టీని వీడనున్నారో.. వేచిచూడల్సిందే.

# దేశ చరిత్రలో చీకటి రోజు

**- ఎంపీల సస్పెన్షన్ అనైతిక చర్య**

**- సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి**

**- జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో విపక్ష పార్టీల ఎంపీలను సస్పెన్షన్ చేయడం దేశ చరిత్రలోనే చీకటి రోజని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో సెక్యూరిటీ లోపాలపై చర్చకు ఇండియా కూటమి పట్టు పట్టడంతో ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా కెకె మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామిక దేశంలో ఎంపీలను సస్పెన్షన్ చేయడం చీకటి రోజుగా పెర్కోన్నారు. భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ఎంపీలను పార్లమెంట్ నుంచి భయటకు పంపిచారని ఆరోపించారు. పార్లమెంట్‌లో భద్రతా వైపల్యాలపై చర్చ జరుగాలని పట్టుపట్టడంతో ఎంపీలపై చర్యలు తీసుకోవడం పద్దతి కాదన్నారు. భారీ భద్రత ఏర్పాట్లు ఉండే పార్లమెంట్‌లోకి ఆగంతకులు ఏ విదంగా అడుగు పెట్టారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లోకి ఆగంతకులకు అనుమతి ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లోకి అనుమతి ఇచ్చింది బిజెపి వారేనని వారి బండారం అంత భయట పడుతుందనే ఎంపీలపై చర్యలు తీసుకున్నారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతుండడం ఇండియా కూటమి ఒక్కటవ్వడంతో భయపడి బిజెపి ఇలాంటి సంఘటనలకు పాల్పడుతుందని ఆరోపించారు. బిజెపి ఎన్నికల్లో సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారని మహేందర్ రెడ్డి ఆరోపించారు. సభ్య సమాజం తలదించుకునేలా బిజెపి ప్రవర్తిస్తుందని దుయ్యబట్టారు. రాబోయే కాలంలో దేశ ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బి టీంఅని ఈ సంఘటనపై అందుకే నోరు మెదపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఆకునూరి బాలరాజు, మ్యాన ప్రసాద్, గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు, వెల్ముల తిరుపతి రెడ్డి, వైద్య శివప్రసాద్, ఎల్లె లక్ష్మినారాయణ, ఎడులమల భూపాల్‌రెడ్డి, చీటి ఉమేష్‌రావు, కనమేని చక్రదర్ రెడ్డి, దొమ్మాట నర్సయ్య, పూర్మాణి లింగారెడ్డి, కాముని వనిత సిపిఎం నాయకులు పంతం రవి, మూషం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే కవ్వంపల్లి రాక

**మానకొండూర్, ప్రభాత వార్త:** మండల పరిధీలోని ముంజంపల్లి గ్రామ కేవిఆర్ ఫంక్షన్ హాల్ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గస్థాయి బట్టలు పంపిణీ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం రానున్నారని మండల అధ్యక్షులు రవీంద్ర చారి శుక్రవారం తెలిపారు.

# కోవిడ్ నియంత్రణలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

**- ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** కోవిడ్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కోవిడ్‌కు సంబంధించి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన చికిత్సను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు ఇతర ఆసుపత్రుల్లో మౌళిక వసతులను, అవసరమైన బెడ్స్, ఆక్సిజన్, మందులను అందుబాటులో ఉంచే ప్రయత్నాల్లో ఉన్నారు. కేసులు పెరిగే సందర్భంలో ప్రత్యేకవార్డులను ఏర్పాటు చేసి చికిత్స అందించేందుకు కూడా కసరత్తు చేస్తున్నారు. గతంలో లాగే కోవిడ్‌కు సంబంధించిన పరీక్షలను అన్ని పిహెచ్‌సిలలో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. అవసరమైన మందులను ఎక్కువ మొత్తంలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్స్ సరఫరా చేస్తున్నారు. అంతేగాకుండా జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. 9177641042కాల్ సెంటర్ నెంబర్ ఉంటుందని, ఎలాంటి అవసరానికైనా ఈ నెంబర్‌ను వినియోగించుకోవచ్చని, జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌లను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని, ఎవరూ కూడా ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని ఆయన అన్నారు. కాకపోతే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రద్దీ ప్రాంతాలకు దూరంగా ఉండటం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, సోషల్ డిస్టెన్స్ పాటించడం వంటి వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని డిఎంఅండ్‌హెచ్‌ఓ అభిప్రాయపడ్డారు.

# కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

**- మెట్‌పల్లిలో ఓ రెస్టారెంట్‌లో తనిఖీలు - రూ.10వేల జరిమానా**

**- మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలోని హోటల్‌లు, రెస్టారెంట్‌లలో నిల్వ ఉంచిన కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆర్‌బి రెస్టారెంట్‌లో శుక్రవారం పలువురి ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి...రెస్టారెంట్‌లో నిల్వ ఉంచిన, చెడిపోయిన ఆహార పదార్థాలు గుర్తించి రూ.10వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ బేకరిలు, హోటల్, రెస్టారెంట్‌లలో తినే ఆహార పదార్థాలు గడువు తేది ముగిసిన, నిల్వ ఉంచిన, కల్తీ పదార్థాలు తినడం పట్ల ప్రజలు ఆనారోగ్యానికి గురవుతారాని, ఇలాంటి ఆహార పదార్థాలు విక్రయిస్తే ప్రజలు మున్సిపల్ కార్యాలయంకు సమాచారం అందించాలని తెలిపారు. ఆయన వెంట ఇంచార్జి సానిటరిఇన్స్‌పెక్టర్ రత్నాకర్, టెక్నికల్ ఇంజనీర్ విష్ణు, సిబ్బంది ముజిబ్, పున్నం నాయక్, నర్సయ్య, ఆశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.




# కెజిబివిలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



**ముత్తారం, ప్రభాతవార్త:** గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ముత్తారం కెజిబివి పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు క్విజ్, మెమోరీ గేమ్స్ నిర్వహించారు. గణిత శాస్త్రానికి సంబంధించిన మోడల్స్ అండ్ చార్ట్స్ విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిని సిహెచ్.కమల, గణిత శాస్త్ర ఉపాధ్యాయినీలు పి.సంజీవ రాణి, వి.విజయలక్ష్మి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా శ్రీనివాస రామానుజన్‌కి పుష్పాంజలి






## - ఏఎంఓటీ టాపర్లకు సన్మానం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవం, శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు రామానుజన్ ఆశయాలను తెలియజపర్చాలని, రామానుజన్ నిర్దేశించిన మార్గదర్శకాలను బోధించి వారిని ఆ మార్గంలో పయనించే విధంగా ప్రోత్సాహించాలని కోరారు. గణిత శాస్త్రానికి వన్నె తెచ్చి నూతన అధ్యాయానికి నాంధి పలికిన మహనీయుడు, మార్గదర్శకుడు రామానుజన్ అని చెప్పారు. భారతదేశంలో శ్రీనివాస రామానుజన్ ఒక గొప్ప మహనీయుడు అని, పలు మార్పులకు ఆరాధ్యుడని తెలుపుతూ చిన్న నాటి నుండే చదువు పట్ల అత్యధికంగా శ్రద్ధ వహించి పలు విషయాలను కనుక్కొని గణితాన్ని సులభతరమైన పద్ధతిలో నేర్చుకోవడానికి, పట్టు సాధించడానికి విషయాలను చెప్పినటువంటి మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని గుర్తు చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో గణిత శాస్త్రం పట్ల చాలా మక్కువ చూపెటతారని, వివిధ స్థాయిలలో నిర్వహింపబడే గణిత పోటీ పరీక్షలకు ఎంపిక చేసి విషయాల పట్ల పట్టు సాధించేలా ప్రణాళికను రూపొదించడం చాలా అభినందనీయమని, ప్రతిభ గల విద్యార్థులకు ఒక గొప్ప వరమని చెప్పారు. పటిష్టమైన ప్రణాళికలతో తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి గొప్ప విద్యావేత్తగా ఉన్న నరేందర్ రెడ్డికి అభినందన తెలియజేశారు. అనంతరం డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ రూపొందించిన పలు అంశాలను సమగ్రంగా విశ్లేషణ చేసి పట్టు సాధించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని చెప్పారు. విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో గణిత శాస్త్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేస్తూ వాటి పట్ల ఆతృత ప్రదర్శించి సరియైన పద్ధతి ద్వారా సాధన చేయాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల వారు రామానుజన్ యొక్క విశిష్టతను యావత్ ప్రపంచానికి తెలియజేయడానికై ప్రతి సంవత్సరం వారి జ్ఞాపకార్ధమై పెద్ద మొత్తంలో అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పట్టం కట్టడం జరుగుతుందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యాసంస్థల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. వారు గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు జ్ఞాపికలను ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జోన్‌ల వారిగా విజేతలను ప్రకటించి వారికి నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ప్రధానం చేశారు. 6,7,8,9,10వ తరగతి విద్యార్థుల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.5000, రూ.3000, రూ.2000 నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నేడు హుస్నాబాద్ నియోజకవర్గంలో
# మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజక వర్గంలో శనివారం రోజున జరిగే వివిధ కార్యక్రమాల్లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని మంత్రి కార్యాలయం నుండి సమాచారం తెలిసింది. ఇందులో భాగంగా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని వేంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించకుంటారని, అనంతరం చిన్న ముల్కనూర్ గ్రామంలోని వేంకటేశ్వర ఆలయాన్ని కూడా సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఆదే విధంగా హుస్నాబాద్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేయబడిన క్రిస్టమస్ వేడుకలకు హాజరై క్రిస్టమస్ దుస్తులను ఈ సందర్భంగా పంపిణీ చేస్తారని తెలిపారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో
# గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజుని పురస్కరించుకొని గణితశాస్త్ర దినోత్సవ వేడుకలను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో పాటు కేక్ కట్ చేసి ఉత్సవాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. అతి చిన్న వయస్సులోనే అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని, ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని, గణితశాస్త్రానికి ఆయన సేవలు చిరస్మరణీయమని, గణితంలో అద్భుతాలని సృష్టించి నిర్మించిన మార్గదర్శకాలు నేటికి ఆయా రంగాలలో వివిధ దేశాలు అమలు చేస్తున్నాయని, గణిత శాస్త్రంలో పట్టు లేకపోతే వైజ్ఞానిక, నైపుణ్యరంగంలో రాణించలేమని, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను గణిత శాస్త్రం వెలికి తీస్తుందని చెప్పారు. ఈరోజు జరిగిన ఉత్సవాలలో విద్యార్థినులు డి.కళ్యాణి జీవితంలో ఎదుర్కొనే సమస్యలను 7 దశలలో ఎలా పరిష్కరించుకోవాలో పిపిటి ద్వారా వివరించింది. బి.సిందు రోజువారి జీవితంలో గణితం ఎలా ఉపయోగపడుతుందో సేమినార్ ద్వారా తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, గణిత శాస్త్ర అధ్యాపకులు ఎన్.శృతి, అనూష, స్వప్న, అరుణ్‌తేజ, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# పారమితలో ఘనంగా గణితభాష, గీతా జయంతి దినోత్సవాలు



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :** కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత హెరిటేజ్ పాఠశాల, ఎక్స్‌ప్లోరిక పాఠశాల, ఐరీష్ వరల్డ్ స్కూల్‌లో గణిత భాష దినోత్సవం, గీతా జయంతి వేడుకలు నయనానందకరంగా, వీనుల విందుగా జరిగాయి. ఈ వేడుకలను పారమిత విద్యసంస్థల్లో డైరెక్టర్‌లు, ప్రధానోపాధ్యాయులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద్భంగా విద్యార్థులు చేసిన ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిద విద్యా ప్రాజెక్టులు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పారమిత ఉన్నత పాఠశాలలో గీతాజయంతి సందర్భంగా భగవద్గీతలోని శ్లోకాలను విద్యార్థులు ఆలపించడం, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా భూలోకంలోకి భగవద్గీత ఆగమనం గురించి, మానవ సమాజంపై భగవద్గీత యొక్క ప్రభావం, గీతలో శ్రీకృష్ణుడు సంఖ్యాయోగం ద్వారా గణితానికి భగవత్ గీతకు ఉన్న అనుబంధాన్ని, మానవ జీవత సమస్యలకు భగవత్ గీత ఏ విధంగా పరిష్కారం చూపుతుందో అనే అంశాన్ని, ఏఏ దేశాలు ఇట్టి భగవద్గీతను పాఠశాలల్లో పరిస్తారు అనే అంశాన్ని విద్యార్థిని, విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు, పారమిత విద్యార్థులకు, తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు గణిత భాష దినోత్సవం, గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్‌లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, వీ.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, రితేష్‌మెహత, శ్రీకర్, శర్మిష్ట కవిత, ప్రోగ్రాం హెడ్ గోపి క్రిష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అచీవర్స్ పాఠశాలలో ఘనంగా రామానుజన్ జయంతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత దినోత్సవంను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు రామానుజన్ జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 22 నుండి 30 వరకు గణిత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు గణిత శాస్త్రంలోని చిక్కులను విడదీసే మెలకువలను, కోణాల యొక్క రకాలను, ప్రధాన సంఖ్యలు వాటి ఉపయోగాలు మొదలైన నమూనాలను ప్రదర్శించి ఆలోచింపజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. నిత్యజీవితంలో గణితం ఒక భాగమని, మన జీవనం గణితశాస్త్రంతో ముడిపడి ఉందని, గణితశాస్త్రం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## భగవతిలో గణిత దినోత్సవం

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** గణిత శాస్త్రజ్ఞులు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని భగవతి పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి శ్రీనివాస రామానుజన్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి దీపప్రజ్వలనలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గణిత శాస్త్ర సంబంధ నృత్య గానాలను విద్యార్థులు ప్రదర్శించగా, పలువురు విద్యార్థులు తమ తమ గణిత శాస్త్ర ప్రయోగాలలో వేదికపై ప్రదర్శిస్తూ వాటి గురించి చక్కగా వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు గణిత శాస్త్రంపై చక్కగా ఉపన్యసించారు. పాఠశాల కరెస్పాండెంట్, గణిత శాస్త్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జీవితంలో గణితం చాలా ముఖ్యమైనదని, ఇందుకు అభ్యాసం చాలా అవసరమని, శ్రద్ధ, ఆసక్తి ఉంటే చాలా చక్కని గణితం విద్యార్థుల సొంతం అవుతుందని తెలియజేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి గణితం ఎంతో ఉపకరిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్తలు, శ్రీనివాస రామానుజన్ గురించి వివరించారు. ప్రత్యేకంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.




## బ్లూబెల్స్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో శుక్రవారం రామానుజన్ 134వ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సూమరు 170 గణిత నమూనాలను ప్రదర్శించి వాటి గురించి విద్యార్థులు అందరికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తెలంగాణను అప్పుల ఊబిలో నెట్టిన ఘనత బిఆర్ఎస్‌దే

**పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా వెనుకబడించి అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసబోజుల వెంకన్న అన్నారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి మించిన అప్పులు చేసి ప్రభుత్వ రికార్డుల్లో లెక్కలను చూపించడంలో మాత్రం గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు తమ ప్రతిభను చూపిస్తున్నారని దుయ్యబట్టారు. 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు 60వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణలో ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి ఆ భారాన్ని ప్రజలపై మోపే విధంగా ప్రయత్నం చేస్తే విఫలమైందన్నారు. ఈ క్రమంలోనే అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు తమ అవినీతి బయట పడుతుందనే ఉద్దేశ్యంతోనే అసెంబ్లీ సాక్షిగా అధికార పార్టీపై ఎదురుదాడికి దిగుతున్నారని ఆరోపించారు. కమీషన్ల రూపంలో కోట్ల రూపాయలు వెనకేసుకున్న బిఆర్ఎస్ నేతలు ప్రకృతి పరంగా లభించే వనరులను తమ అభివృద్ధికే సూచనగా ప్రచారం చేసుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో ఎందుకు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేక పోయారని, ఎందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేకపోయారని, ఎందుకు పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వలేకపోయారో ఇవన్నీ చేయనప్పుడు చేసిన అప్పులు ఏ విధంగా ప్రగతికి నిదర్శమని చెప్పుకుంటున్నారో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ నాయకులను జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## కమలాపూర్ లో కుటుంబ నియంత్రణ క్యాంపు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



వ్యాసక్టమి శస్త్రచికిత్సల పక్షత్సవం సందర్భంగా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం (నేడు) కుటుంబం నియంత్రణ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇద్దరికి పైగా పిల్లలు ఉన్న వారు కుటుంబ నియంత్రణ క్యాంప్ లో పిల్లలు ఉన్నవారు కుటుంబ నియంత్రణ క్యాంప్‌లో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎటువంటి కోతకుట్టు లేని నోస్కెల్ పెల్ వ్యాసక్టమి ఆపరేషన్ కేవలం ఐదు నిమిషాలలో పూర్తవుతుందని, ఇది శాశ్వతమైన కుటుంబ నియంత్రణ పద్ధతి అని తెలిపారు. ఈ ఆపరేషన్ వలన శరీర పటుత్వానికి గాని దాంపత్య జీవితానికి గాని ఎలాంటి ఆటంకం కలగదని, అపోహాలకు పోవద్దని తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొనేవారు వారి వెంట ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకుని రావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ తెలిపారు.

## గణితం పై విద్యార్థులు భయం వీడనాడాలి

**మల్యాల, ప్రభాత వార్త:**






విద్యార్థులు మ్యాథమెటిక్స్ పై భయం వీడనాడి ఇష్టపడి చదివి ప్రయోజకులు కావాలని మల్యాలలోని శ్రీ వాగ్దేవి పాఠశాలల అధినేత పోకల నరేష్ అన్నారు. శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ నెంబర్ 1729 ఆకృతిలో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. అంతేకాకుండా మ్యాథ్స్ ప్రాజెక్టులు, క్విజ్ పోటీలను నిర్వహించి మ్యాథ్స్ పై పట్టుదల సాధించాలని అవగాహన కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి పాఠశాలలో ఘనంగా శ్రీనివాస రామానుజన్, గీతా జయంతి ఉత్సవాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం శ్రీనివాస రామానుజన్, గీతా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణితం 50 ప్రదర్శన అంశాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పి. చంద్రారెడ్డి, సముద్రాల ప్రసాదాచారి పంచం ఆంజనేయ స్వామి దేవస్థానం అర్చకులు పాల్గొని గీతా జయంతి గురించి విద్యార్థులకు, పోషకులకు మార్గదర్శనం చేశారు. డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గణిత ఉపాధ్యాయులు అయిత రాఘవేందర్, సత్యనారాయణ, సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, అధ్యక్షులు శీలం శ్రీనివాస్, గుండా తిరుపతయ్య, గర్రెపల్లి నిరూపారాణి, దొంతుల రాజ్ కుమార్, పోషకులు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పాఠశాల ఆచార్యులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండగట్టులో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం

**మల్యాల, ప్రభాత వార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం రోజు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో టంకశాల అశోక్ తెలిపారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సాంప్రదాయ రీతిలో నిర్వహించే ఈ ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉదయం 5.30 గంటలకు ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే అక్బరుద్దీన్ దిష్టిబొమ్మ దగ్ధం

**మానకొండూర్, ప్రభాత వార్త:**

ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని కరీంనగర్ - వరంగల్ ప్రధాన రహదారిపై మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కొండ్ర సురేష్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఇర్ఫాన్ మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే హైదరాబాద్ లోని అక్బరుద్ధీన్ ఇంటి వద్ద మైనార్టీలతో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.ఎండి. అజారోద్దీన్, ఎండి. మమూద్, ఎండి. సల్మాన్, ఎండి. సుబానీ, ఎండి. సమీయోద్దీన్ లు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## కరీంనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు ఇక వారానికి నాలుగు రోజులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానానికి కరీంనగర్ పాత జిల్లా ప్రాంతం నుండి తిరుపతికి వెళ్లే భక్తుల కోసం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించన తర్వాత రెండు సంవత్సరాలకు కరీంనగర్-తిరుపతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను దక్షిణ మధ్య రైల్వే అధికారులు అప్పటి పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు ఈ రైలు బండి ప్రారంభించడంతో ఏడు సంవత్సరాలుగా రైల్వే బోర్డు ఆశించిన దానికంటే ఈ రైలుబండికి అధిక మొత్తంలో సొమ్ము రాబడి రావడంతో, అధికారులు యధావిధిగా కొనసాగించారు. ఈ ప్రాంతం నుండి తిరుపతికి వెళ్లే వారి సంఖ్య రెండు రెట్లు అధికం కావడంతో జమ్మికుంట, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల నుండి వినియోగదారుల సంఘాలు పలుమార్లు సికింద్రాబాద్ డిఆర్ఎంకు విజ్ఞప్తులు చేయడంతో ప్రస్తుత కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ విజ్ఞప్తి మేరకు సికింద్రాబాద్ రైల్వే డిఆర్ఎం ఈ రైలుబండిని వారానికి రెండు రోజుల నుండి నాలుగు రోజులు నడపడానికి ఆధేశాలు జారీ చేసారు. కరీంనగర్ హసనపర్తి కొత్త రైల్వే పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఆధేశాలు జారీ చేసారు. వారానికి నాలుగు రోజులు ఈ తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలుబండి నడపడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు, రైల్వే బోర్డుకు ఇరువర్గాలకు లాభం చేకూరుతుంది. ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలియజేసారు. మిగతా రెండు రోజులు ఎప్పటి నుండి ప్రారంభించారన్నది టైం టేబుల్ వెల్లడించవల్సి ఉంది.

## క్రిస్మస్‌ను సంబరంగా జరుపుకునేందుకు బట్టల పంపిణీ..

**కమలాపూర్, ప్రభాత వార్త:**



క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన 220 బట్టల ప్యాకెట్లను కమలాపూర్ మండల తహశీల్దార్ మాధవి పంపిణీ చేశారు. కమలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం తహశీల్దార్ మాధవి, క్రిస్మస్ సోదరీ, సోదరీమణులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన 220 గిఫ్ట్ ప్యాకెట్లు (బట్టల ప్యాకెట్లు)ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగకు ప్రతి ఒక్కరు కొత్త బట్టలు వేసుకుని అన్ని వర్గాల వారు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ మాధవి తో పాటు డిప్యూటి తహశీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు నిర్వహించాలని ఎఐటియుసి పోరాటం చేసి విజయం సాధించాం

- అవినీతిపై పోరాటానికి సిద్ధంగా ఉన్నాం
- పని చేసే నాయకులకు
ఆహ్వానం పలికిన వాసిరెడ్డి సీతారామయ్య
- నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేస్తాం
- ఎఐటియుసి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు యూసుఫ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని న్యాయ పోరాటం చేసిన ఎఐటియుసి విజయం సాధించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. కార్మిక క్షేత్రంలో జరుగుతున్న పోరాటానికి కార్మికులు సంపూర్ణ మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. టిబిజికెఎస్‌కు సంబంధించిన పైరవీ చేసే పెద్ద స్థాయి నాయకులను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌లోకి తీసుకునే ప్రసక్తే లేదని ఆ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ స్పష్టం చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి గుర్తింపు ఎన్నికలు నిర్వహించరాదని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పలుమార్లు ప్రయత్నిం చాయని, వాటి ప్రయత్నాలను ఉన్నత న్యాయస్థానం వమ్ము చేస్తూ షెడ్యూల్ ప్రకారమే గుర్తింపు ఎన్నికలు నిర్వహిం చాలని ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నాలు చేసినప్పటికీ కోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. టిబిజికెఎస్‌కు సంబంధించిన నాయకులు రాజీనామా చేసి, తమ యూనియన్‌లోకి వస్తున్నట్లు సమాచారం ఉందని, అలాంటి నాయకులకు చోటు లేదని అన్నారు. కార్మిక సంక్షేమం కోసం పాటు పడే కింది స్థాయి నాయకులకు తమ యూనియన్‌లో చోటు ఉంటుందని, అలాంటి నాయకులు రావాలని ఆహ్వానించారు. తమ యూనియన్ అధికారంలోకి వస్తే కార్మిక సంక్షేమంతోపాటు సింగరేణి పరిరక్షణకు కృషి చేస్తామని, 45అంశాలతోపాటు ఇతర సమస్యలను మేనిఫెస్టోలో చేర్చామని, వీటిని అమలు పరిచేందుకు సాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 27న జరుగనున్న గుర్తింపు ఎన్నికల్లో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు మద్ది ఎల్లయ్య, ఆరెల్లి పోశం ఉన్నారు.

# ఐపిఎస్‌లో రామానుజన్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక స్వప్న కాలనీలో గల ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కృష్ణ ప్రియ మాట్లాడుతూ 13 ఏళ్లకే ఎస్ఎల్లోని త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని అవపోసన పట్టడమే కాకుండా సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించారని అన్నారు. 20వ శతాబ్దంలో ప్రపంచ మేధావుల్లో ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయ వ్యక్తని, విద్యార్థులకు గణిత శాస్త్రంలోని విషయాలతోపాటు వివిధ నమూనాల పట్ల సమగ్రమైన అవగాహన కల్పించి, వాటిలో కొత్త విషయాలను తెలుసుకోవాల్సి న అవసరం ఎంతో ఉందని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు నిర్దేశించిన విషయాలను క్రమం తప్పకుండా పాటించి ఘన విజయాల వైపు పయనించాలని కోరారు. గణిత శాస్త్రంలోని విషయాలు తూచా తప్పకుండా తెలుసుకొని కొత్త విషయాలను కనుగొని ఉత్తమంగా ముందుకు సాగాలని అన్నారు. దాదాపు 250 మంది విద్యార్థులు ప్రదర్శించిన మ్యాజిక్ మ్యాట్రిక్స్, అప్లికేషన్స్ ట్రైప్స్ ఆఫ్ ట్రయాంగిల్స్ పలు నమూనాలు ప్రదర్శించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి సిఐటియుని గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నిరంతరం కార్మికుల వెన్నంటే ఉండి, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు కోరారు. శుక్రవారం జిడికె 2ఎ గనిపై ఫిట్ కార్యదర్శి వంగల శివరాంరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ ఆయన మాట్లాడారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో సిఐటియు 12 హామీలతో ముందు వచ్చిందని అన్నారు. హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం సిఐటియు అని, ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో సిఐటియుని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆసరి మహేష్, శివరాంరెడ్డి, దుర్గా ప్రసాద్, బూరుగు రాములు, తుమ్మ లక్ష్మణ్, శివరామకృష్ణ, రాజు, రాములు తదితరులున్నారు.

# నేటి హక్కులన్ని విప్లవ కార్మిక సంఘాల కృషి ఫలితమే

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

నేడు యావత్ సింగరేణి కార్మిక వర్గం అనుభవిస్తున్న హక్కులన్ని విప్లవ కార్మిక సంఘాలు రాజీలేని పోరాటం నిర్వహించి తమ ప్రాణాలను తృణ ప్రాయంగా త్యజించిన ఫలితమేనని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాయమల్లు అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3లో టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లేష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ జి.రవి అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జాతీయ సంఘాలు ఒక వైపు, విప్లవ కార్మిక సంఘాలు చక్రంలో సుత్తి గుర్తుపై పోటీలో ఉన్నాయని, చక్రంలో సుత్తి గుర్తుకు ఓటు వేసి విప్లవ కార్మిక సంఘాలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, కె.విశ్వనాథ్, బి.అశోక్, టి.శ్రీనివాస్, బ్రహ్మానందం, యాకయ్య, ఎం.దుర్గయ్య, ఎం.కొమురయ్య, ప్రసాద్, ఐ.సాంబయ్య, కాంతయ్య, రాజనర్సు, సదానందం, జనగామ రాజన్న, అరుణోదయ కళాకారులున్నారు.



# పెద్దపల్లి వార్త

## విమర్శించిన ఎఐటియుసియే దిగజారి చేరికలు జరిపారు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎఐటియుసి నిన్నటి దాకా కొత్త సీసాలో పాత సారా అంటూ విమర్శలు చేసి, నేడు వారే దిగజారి చేరికలు జరిపారని, ఇదే వారి విధానమని, పైకి ఒకటి చెబుతూ చేసేది మరోటని, ఎఐటియుసితోనే సింగరేణిలో ప్రైవేటీకరణకు బీజం పడిందని ఐఎన్‌టియుసి నాయకులు దేవులపల్లి రాజేందర్, ఆరెపల్లి శ్రీనివాస్, సదానందం అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11, 2ఎ గనులపై జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్న, నూతన హక్కులు రావాలన్న అనుభవం ఉన్న ఐఎన్‌టియుసితోనే సాధ్యమని అన్నారు. ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టియుసిని గెలిపించాలని కోరారు. అనంతరం 200 మంది యూనియన్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గాదె సంపత్, సదానందం, బూర జగన్, నీరటి సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్ తదితరులున్నారు.

## కార్మిక యోధుడు కాకా వెంకటస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మిక యోధుడు కాకా వెంకటస్వామి అని, ఆయన కార్మికుల సంక్షేమం కోసం చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, పి.మల్లికార్జున్, బొంతల రాజేష్ అన్నారు. కాకా 9వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గోదావరిఖనిలోని జిఎం ఆఫీస్ మూలమలుపు వద్ద గల కాకా విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కాకా వెంకటస్వామికి చాలా అనుబంధం ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎనలేని కృషిచేశారని అన్నారు. కాకా ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, దుబాసి లలిత మల్లేష్, తిప్పారపు శ్రీనివాస్, కామ విజయ్, జీన్స్ శ్రీనివాస్, నాయిని ఓదెలు, యుగంధర్, గడ్డం శేకర్, ఉల్లంగుల రమేష్, మధు, దీపక్, పీక అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## చందుర్తి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి ఆర్ఐ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా) కె.శ్రీనివాస్ బాధ్య తలు చేపట్టారు. కరీంనగర్ కలెక్టో ంట్‌లో టైపిస్ట్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ పదోన్నతిపై చందుర్తికి బదిలీపై వచ్చారు. ఈ సంద ర్భంగా ఆర్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలకు పూర్తి స్థాయి సేవలందిస్తానని అన్నారు.

# అన్ని మతాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**- ఎస్సై ఉపేంద్రచారి**

చొప్పదండి ప్రభాతవార్త:




నేటి ఆదునిక కాలంలో విద్యార్థులు అన్ని మతాలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని చొప్పదండి ఎస్సై ఉపేంద్రచారి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్టమస్ వేడుకలలో ఆయన ముఖ్య అథితిగా పాల్గోని మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ప్రతి మతం పట్ల అవగాహన ఉంటేనే సమాజంలో రాణిం చగలుగుతారని అన్నారు. విద్యా ర్థులు పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే ఏకాగ్రతతో విద్యను అభ్యసిం చాలని సూచించారు. నిర్దష్ట ప్రణాళిక రూపోందిం చుకుని ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేపడితే విజయం వారి బానిస వుతుందని అన్నారు. విద్యార్థులు తల్లిదంద్రుల ఉపాధ్యాయుల పేరును నిలపాలని సూచించారు. క్షేత్రస్థాయి నుండి ఏకాగ్రతతోనే విద్యను కొనసాగించాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద పిల్లలు సెల్‌ఫోన్‌లో ఆడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అనం తరం అక్షయ పాఠశాల రూపోందించిన నూతన సంవత్సర అంగమాన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులు తల్లిదండ్రులకు క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు బహుమతులను పంపిణి చేశారు. గణిత దినోత్సవం సందర్బంగా పాఠశాలలో గణిత వేడుకలను నిర్వహించారు. ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. గ్రామీణ స్థాయిలో కార్పోరేట్‌కు దీటుగా విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు సభ అద్యక్షత వహించగా ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గోన్నారు.

# సిద్దార్థ పాఠశాలలో గణితశాస్త్ర, క్రిస్‌మస్ వేడుకలు

**- సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్బంగా గణితశాస్త్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రిస్‌మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో సిద్దార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి పాల్గోని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీ శ్రీనివాస రామానుజన్ ప్రతిభ పాటవాలను కొనియాడుతూ ప్రతి విద్యార్థి కూడా ప్రతి సబ్జెక్టులో తమ ప్రతిభను కనబర్చాలని ఉన్నతంగా ఎదగాలని సూ చించారు. అలాగే క్రిస్టమస్ వేడుకల సంద ర్బంగా యేసుక్రీస్తు జీవితం అందరికి అదర్శ ప్రాయ మైనదని, ప్రతి పండుగను గౌరవించి వాటి ఆచార వ్యవహారాలు తెల్సుకోవాలని తెలిపారు. వివిధ వేష దారణలో వచ్చిన విద్యా ర్థులను అభినందించారు. సిద్దార్థ మాథ్స్ ఒలంపియాడ్ టెస్టులో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కో ఆర్డినేటర్ తదితరులు పాల్గోన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల ఉపాద్యక్షులుగా దైవాల శ్రీకాంత్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని మహాత్యానగర్ గ్రామానికి చెందిన దైవాల శ్రీకాంత్‌ను యువజన కాంగ్రెస్ మండల ఉపాద్యాక్షులుగా నియమించిన యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులుచెన్నబోయిన రవి నానియామాకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ అధికార ప్రతినిది గవ్వ రాజేందర్ రెడ్డి, మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఎస్ ఎల్ గడ్, గార్లకు కృతజ్ఞతులు తెలిపారు.

## కాపర్ వైర్ దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ర్యాకేల్‌దేవ్‌పల్లి గ్రామ శివారులోని ఎస్ఎస్ 38 కెవిఎ 63 ట్రాన్స్ఫార్మర్‌లో ఉన్న 80000 విలువగల కాపరు వైరును గుర్తు తెలియని వ్యక్తులు దొంగి లించినట్లు ఎలిగేడు ఏఈ నంవత్ రెడ్డి, లైన్మెన్ భాస్కర్లు తెలిపారు. శుక్రవారం రాత్రి ట్రాన్స్పార్మర్ మీద ఉన్న బుడ్డీలను కిందికి దించి అందులో ఉన్న విలువైన కాపరు వైర్లు దొంగిలించినట్లు గుర్తించి జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని ఎల్ యం డి కాలనీలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం ఈసీఈ విభాగానికి చెందిన టి. రాజ్‌కుమార్ ఎంపికైనట్లు శ్రీ చైతన్య విద్యాసంస్దల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు.జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంత అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ ఛాంపియన్ షిప్ కు నిర్వహించిన ఆటల పోటీలలో విశేష ప్రతిభ కనబర్చి తమిళనాడులో ఈ నెల 24 నుంచి 30 వరకు జరిగే హాకీ పోటీలకు ఎంపికైనట్లు గాచైర్మన్ రమేష్ తెలిపారు.రాజ్‌కుమార్ కు ట్రాక్ సూట్ అందించి పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్.నరేష్ కుమార్,పారువెల్లరామారావు,గొంటి రమేష్ తదితరులు పాల్గోన్నారు.

చొప్పదండి వార్త



## గణితంపై ఆసక్తి పెంచుకోవాలి

**- సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్**

రామడుగు ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి గణితంపై ఆసక్తి పెంచుకోవాలని మండ లంలోని వెలిచాల సరస్వతి హై స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జ యంతి సందర్బంగా గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన రామా నుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణితంతో మేధో వికాసం పెంపొందుతుందన్నారు. ప్రతి విద్యార్థి గణితంపై ఇష్టం పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పలు మ్యాథ్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. కాగా మండల కేంద్రంలోని ఇంగ్లీష్‌మీడియం పాఠశాల, గోపాల్‌రావుపేట గ్రామంలోని శ్రీ ప్రగతి హై స్కూల్, అక్షర హై స్కూల్‌ల్లో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, పంజాల జగన్‌మోహన్ గౌడ్, రాధకృష్ణ, వెంకటనారాయణ, మినుకుల మునిందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## వీణాధరిలో జాతీయ గణిత దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున గణిత మేదావి శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హజరై శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో ఎన్నో సూత్రాలను కనుగొన్న మహానుబావుడని కొనియాడారు. అలాగే విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను స్పూర్తిగా తీసుకుని వారికి నచ్చిన రంగంపై మక్కువ పెంచుకొని రాణించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు క్వీజ్‌పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితోపాటు ఉపాధ్యాయులు ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్, మహేందర్, మధుసుదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, సీమాతబస్సు, సరిత, కవిత, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువరణ, సౌమ్య, తేజ, లక్ష్మిమాల, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఆదాయపు పన్ను సక్రమంగా చెల్లించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఆదాయ పన్ను రికవరీ గురించి ప్రభుత్వానికి చెల్లించడంలో కంపెనీ పాటించాల్సిన షరతుల గురించి సింగరేణి అధికారులకు,సిబ్బందికి హైదరాబాద్ ఆదాయ పన్ను శాఖ నుంచి ఇన్ కంట్యాక్స్ జాయింట్ కమీషనర్ ఆదితి గోయల్, ఆదాయ పన్ను వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సిమ్ టార్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ జిఎం శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, డివై పిఎం వంశీధర్, ఇన్‌కం ట్యాక్స్ శాఖ నుంచి వై.మాధవి, ఎ.కిరణ్‌కు మార్, మనీష్ శర్మతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ దేశాయిపేట్ రోడ్డులోని కృష్ణవేణి ప్రతిభ పాఠశాలలో శుక్రవారం భారతీయ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో ప్రత్యేకంగా విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ వర్కింగ్ మోడల్స్ ను తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్ రామ్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాధ్యా యులు వర్కింగ్ మోడల్స్ ను ప్రద



ర్శించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి ప్రతిభ పాఠశాలల మేనేజింగ్ డైరెక్టర్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు గణిత శాస్త్రం అంటే భయం వదలాలని, గణితాన్ని సులువుగా లాజిక్‌తో ఆలోచించి భవిష్యత్‌లో మంచి ఇంజనీర్‌లుగా బడా వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్‌రామ్, ఎ.ఓ. సురేందర్, ఇంఛార్జి కమలాకర్, పిఇటి సందీప్, కృష్ణమోహన్, అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మొదటి పేజి తరువాయి :

శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం-2023 సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకు వివరాలు, ఓటీపీ వివరాలు ఎవరికి చెప్పవద్దని, ఆన్‌లైన్‌షాపింగ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు ప్రకటనలకు ఆకర్షితులై మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ-కామర్స్, డిజిటల్ వర్తక శంఖంలో వినియోగదారుల





రక్షణ(ఎలక్ట్రానిక్ కామర్స్) అనే ఎలక్ట్రానిక్ నెట్వర్క్ ప్రధానంగా జరిగే ఇంటర్నెట్ ద్వారా వస్తువుల కొనుగోలు, సేవ, అమ్మకాలు నిధుల డేటా ప్రసారం చేయడం జరుగుతుందని, వీటిపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనగామ పట్టణంలో తాగునీరు సరఫరా, వాటర్‌ప్లాంట్ తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌టీసీ బస్సుల్లో విద్యార్థులకోసం అవసరమైతే ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయాలని వినియోగదారులకు అందించే సేవలలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వినియోగదారులు ఏదైనా వస్తువు కొనుగోలు చేసి మోసపోయినట్లు గ్రహించిన యెడల తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వినియోగదారుల సహాయ కేంద్రం వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 00333/1967 నంబర్లకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాల ప్రజలు, విద్యార్థిని విద్యార్థులనుద్దేశించి వినియోగదారుల చట్టాలపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సాదిక్ అలీ ఫౌండేషన్, సాదిక్ అలీ తదితర జిల్లా అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఏవో వినోద్‌కుమార్, సీపీఓ ఇస్మాయిల్, డీఎంసివిల్ సప్లయ్ ప్రసాద్, లీగల్ మెట్రాలజీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఏడీ హ్యాండ్లూమ్స్ చౌడేశ్వరి, వెల్ఫేర్ అధికారులు జయంతి, డీఎం మార్కెటింగ్ నరేందర్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారిణి కేఆర్.లత, డీటీలు జి.దేవా, ఈ.శ్రీనివాస్, మెప్మా మహిళా సంఘాల ప్రతినిధులు, వినియోగదారుల సహకార ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని దూత్‌పల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు తేమశాతం తగ్గిన అనంతరం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ప్రయివేటు వ్యాపారస్థుల మాయమాటలు నమ్మిమెసాపోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు మద్ధతు ధర కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ మొగిలి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయ కులు శ్రీనివాస్, సారంగపాణి, కృష్ణ, ఆనందం, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆచార్య కృష్ణవేణికి సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :

ఫార్మసీ కళాశాలలో కొత్తగా బోర్డ ఆఫ్ స్టడీ చైర్‌పర్సన్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన జానపద రెడ్డి కృష్ణవేణికి ఆచార్య బృందం, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రొ.కృష్ణవేణి గురించి విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ గతంలో ప్రొ.కృష్ణవేణి హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా ఆరు సంవత్సరాలు పనిచేశారని, ప్రస్తుతం హెల్త్‌సెంటర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొ.ప్రసాద్, ప్రొ.నరసింహారెడ్డి, ప్రొ.సమ్మయ్య, డాక్టర్ నాగరాజు, డాక్టర్‌స్వరూప, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ భాగ్య,డాక్టర్ సుజాత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ పరుగులో రాణించడం గొప్ప విషయం

పర్వతగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మధ్యతరగతి కుటుంబానికి చెందిన జీవంచి దీప్తి ఆర్‌డీఎఫ్‌లో విద్యన భ్యానించి కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి జాతీయ అంతర్జాతీయ పరుగులలో రాణించడం గొప్ప విషయమని కలెక్టర్ ప్రవీణ్యప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాల్గవ పార అసియన్ గేమ్స్‌లో పథకాల వర్షం కురిపించి ప్రధాని నరేంద్రమోడి చేత స్వయంగా ప్రశంసించబడ్డ తెలంగాణ తేజ మన కల్లెడ బిడ్డ దీప్తి అడవిలో ప్రమాదంలో ఉన్న జింక పిల్ల తన ప్రాణాన్ని కాపాడుకోవడం లక్ష్యంగా పరుగుపెట్టినట్లు దీప్తి తనను తాను నిరూపించుకోవడం కోసం తను ఏంటో ప్రపంచానికి తెలుపాలని ఒకే లక్ష్యం కోసం పరుగులు పెడుతుందని, ఆ లక్ష్యానికి సలాం తల్లి 400 మీటర్లు 56.69 సెకన్లలో చిరుతవలె పరుగులు చేసింది ఒక గ్రామం నుంచి పరుగులు ప్రారంభించి అందివచ్చిన ప్రతి అవకాశాన్ని నిచ్చెన మెట్లుగా మార్చుకొని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం సాదరణ విషయం కాదు దీప్తి కేవలం కల్లెడ గ్రామానికి ఆర్‌డీఎఫ్ పాఠశాలకు కాదు వరంగల్‌కు కాదు దేశ యువతకు ఎంతో ముఖ్యంగా ఆడపిల్లలకు స్ఫూర్తి దాయకమన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన జిడబ్ల్యుఎంసి కమిషనర్, అదనపు కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా ఇటీవల కొండా సురేఖ పదవీ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం మంత్రి వర్యులను హైదరా బాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడేలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్

ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :



సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును ములుగు ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి సుధీర్ యాదవ్ శుక్రవారం హైదరా బాద్‌లో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఎమ్మెల్యేగా ఏడవ సారి ఎన్నికైన హరీష్ రావుకు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

# గౌతమ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**

శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గౌతమ ఆశ్రమ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు 190 ప్రదర్శనలను ప్రదర్శించారు.అలాగే వివిధ శాస్త్రవేత్తల చిత్రాలను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు.ఈ సందర్భంగా ఆ ఆ పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం కేక్‌కట్ చేసి ఆ తదుపరి శ్రీ రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి.



# పట్టణ చివరి ప్రాంత వార్డులను అభివృద్ధి చేయాలి

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

పట్టణంలోని చివరి వార్డుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జగిత్యాల మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే రెండవసారి గెలిచి మున్సిపల్ కార్యాలయానికి మొదటగా వచ్చిన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కౌన్సిలర్లు,అధికారులు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం వెలుపల ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో జగిత్యాల పట్టణ అభివృద్ధి గూర్చి పలు అంశాలపై చర్చ చేయడం జరిగింది.కొన్ని తీర్మానాలు ఆమోదం పొందడం జరిగింది.పట్టణంలో పారిశుద్ధ్యం,తడి పొడి చెత్త విషయంలో



అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.కరోనా మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలని అన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని లిటిల్ జీనియస్, సాయిజీనియస్, రైజింగ్ స్కూల్, స్థానిక శ్రీచైనత్య జూనియర్ కళాశాలలో నేషనల్ మ్యాథమెటిక్స్‌డే ను ఘనంగా నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వనల చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామానుజన్ గణజత శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషిని, ఆయన సాధించిన విజయాలు విద్యార్థులకు వివరించామన్నారు. విద్యార్థులు కష్టం అనుకునే గణితాన్ని సులభంగా ఎలా నేర్చుకోవాలో, గణిత శాస్త్రంపై ఎలా అవగాహన పెంచుకోవాలో విద్యార్థులకు సూచించామన్నారు. గణితం పట్ల అవగాహనతో కూడిన వివిధ రకాల వర్క్‌షాప్‌ను నిర్వహించి, నిత్య జీవితంలో మనకు తెలియకుండానే గణితం ఉపయోగిస్తామని, గణితం అంటే ఆందోళన చెందవద్దన్నారు.అనంతరం పలు పాఠశాలల్లో గణిత శాస్త్ర నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో పలు పాఠశాలల నిర్వాహకులు రమేష్ చౌకి, ట్రైనర్ కంటాల నవీన్, బండి మహదేవ్, రాధాకృష్ణ, వినోద, రాజు, తేజ, నరేష్, సంతోష్, శిరిన్, సమైక్యత, సొహెల్, కుడేల రాజేంద్రప్రసాద్, లిఖిత, కవిత, సౌమ్య, వినీల, శ్రీచైతన్య



కరస్పాండెంట్ నలువాల శేఖర్‌రెడ్డి, మునిపట్ల రాజేందర్, ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత తదితరులు పాల్గొన్నారు.

రాయికల్‌లో...

రాయికల్ : పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్, బాలె జయశ్రీశేఖర్, నిఖిల్‌కుమార్,

# శ్రీఅయ్యప్ప జాతర మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీజ్ఞాన సరస్వతీ, శనేశ్వర, అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో ఈ నెల 27న జరిగే అయ్యప్పస్వామి జాతర ఆహ్వాన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ మాట్లాడుతూ కోరుట్లలోని శ్రీఅయ్యప్ప స్వామి జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఈ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహణ కమిటీ, శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.

# క్లీన్ టాయిలెట్ క్యాంపియన్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




స్వచ్ఛ భారత్‌లో భాగంగా డిసెంబర్ 5 నుండి 25వరకు క్లీన్ టాయిలెట్ క్యాంపియన్ నిర్వహించారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలకి చెందిన విద్యార్థులు తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్‌కి వెళ్లి కేర్ టేకర్ శాలువతో సన్మానించారు. బహిరంగ మలమూత్ర విసర్జన నిషేదించాలని, పబ్లిక్ టాయిలెట్ ఉపయోగించాలని వారు వాగ్దానాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, సీఓ శివకుమార్, హేమంత్, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి రైతు మృతి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి మ్యాక శ్రీనివాస్(40) అనే రైతు తనకున్న వ్యవసాయ భూమితో పాటు మరింత భూమి కౌలుకు తీసుకుని చేస్తుండగా రెండు సంవత్సరాల నుండి దిగుబడి రాక తెచ్చిన అప్పులు అధికం కావడంతో పాటు తన ఇద్దరు ఆడపిల్లల చదువుల కోసం చేసిన అప్పులు అధికం కావడంతో తీర్చేమార్గం లేక జీవితం పై విరక్తి చెంది గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య శ్రీలత, ఇద్దరు ఆడపిల్లలు కలరు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

# మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) చిత్రపటానికి పూలమాల

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్‌పార్టీ వెల్గటూర్,ఎండపల్లి మండలం రాజారాంపెల్లి కాంగ్రెస్‌పార్టీ ఆఫీస్ ఆవరణలో రాజకీయ భీష్ముడు మాజీకేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి,సర్పంచ్ మురళి,రమేష్,సందీప్‌రెడ్డి,శ్రీకాంత్‌రావు,సోమిశెట్టి రమేష్,గెల్లు శ్రీనివాస్,మల్లేశం,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణ గోవింద్‌పల్లిలో నవదుర్గాసేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ కొలగాని ప్రేవ ఎలతస పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కువార్.మాజీ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విశేష కృషి చేశారని,వ్యక్తిగతంగా రాజకీయంగా మా కుటుబంతో చాలా సన్నిహిత అనుబవం ఉండడం వలన వారిని మంత్రి అయిన సందర్భంగా కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో వారి సహకారం ఉండాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ తెలిపారు.

# దత్తాత్రేయ దేవాలయంలో శతాబ్ది ఉత్సవాలు

## ఈనెల 24నుండి ఘనంగా ప్రారంభం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో ఈనెల 24నుండి ఘనంగా శ్రీ దత్తాత్రేయ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించటానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు అభిసేక సమన్వయ కర్త మహావాది వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన దత్తాత్రేయ దేవాలయంతో పాట మహాగణపతి దేవాయలంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మహాగణపతి దేవాలయంలో అన్యోన య బ్రాహ్మణ సహాయంతోగణపతి శీర్ష సహాస్రాభిసేఖం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ గణపతి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రథమ పూజ్యుడైన గణపతికి విశేష అభిషేకాలు చేయటంతో సమస్త మానవాళికి ఆయురారోగ్యాలు సమకూరుతాయని ఆయన అన్నారు. లోక కళ్యాణం కోసం



చేపట్టే ఈ కార్యక్రమంలో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గణపతి దేవాలయంలో అభిషేకం అనంతరం దత్తా త్రేయ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మం త్రపురి గణేశాస్తకం అవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

# రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

## సమావేశంలో జడ్పిటిసి వర్సెస్ ఎంపిటిసి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పడగల మానస అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జడ్పిటిసి పూర్మాని మంజూల తీవ్ర ఘాటు వ్యాఖ్యలు చేశారు. మండల సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లుల విషయమై సర్వసభ్య సమావేశంలో చర్చ జరుగగా, జడ్పిటిసి మంజూల కలుగజేసుకొని మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కెటిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో ప్రజా సమస్యలు, సర్పంచ్‌ల సమస్యలపై ఏనాడు మాట్లాడటానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ సమయం కేటాయించలేదని జడ్పిటిసి అన్నారు. మాజీ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంజూలపై ఎంపిటిసి కోడి అంతయ్య ఘాటుగా స్పందించారు. మీరు ఎన్ని పార్టీలు మారిన పార్టీకి ఏమి నష్టం లేదని అన్నారు. రెండు సార్లు జడ్పిటిసిగా కెటిఆర్ అవకాశం కల్పించారని, ఆ విషయాన్ని మర్చిపోవద్దని జడ్పిటిసికి సూచించారు. పార్టీ మారి కెటిఆర్‌పై అబాండాలు వేయడం సరికాదని ఎంపిటిసి అన్నారు. పార్టీకి రాజీనామా చేసినట్లే జడ్పిటిసి పదవీకి రాజీనామా ఎందుకు చేయలేదని సమావేశంలో ప్రశ్నించారు. ప్రజల



సమస్యలు చర్చించుకునే సమావేశంలో వ్యక్తిగత విషయాలు ఎందుకని జడ్పిటిసి ఎంపిటిసికి బదులిచ్చారు. దీంతో సర్వసభ్య సమావేశంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మాటల యుద్ధం జరుగుతున్న సమయంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కల్పించుకొని ఇరువురు ప్రజాప్రతినిధులను శాంతింపజేసి సమావేశాన్ని కొనసాగించారు. సర్వసభ్య సమావేశంలో రాజకీయ పార్టీలకు, వ్యక్తిగత వ్యాఖ్యలకు తావివ్వకుండా ప్రజా సమస్యలపై సమావేశం కొనసాగించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు.

# జెఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జూకంటి వెంకటేశ్వర్ రావు జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో జెఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జూకంటి వెంకటేశ్వర్ రావు జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు గ్రామంలో మెడిసిటీ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ విజయ రామ్ రెడ్డి హాజరై ట్రస్ట్ సభ్యులతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా జెఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జూకంటి వెంకటేశ్వర్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జ్యోతి ప్రజల్వన చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వైద్యులు స్థానికులకు పలు రకాల వైద్య సేవలను అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూకంటి వెంకటేశ్వర రావు ట్రస్ట్ ద్వారా చేసిన అనేక సేవలను వివరించారు. వెంకటేశ్వర్ రావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి గత కొన్ని సంవత్సరాలుగా మండలంతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు అనేక సేవలందించిన గొప్ప వ్యక్తని కొనియాడారు. ముఖ్యంగా ట్రస్ట్ ప్రారంభం అప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రామంలోని వృద్ధులకు ఫించన్లు అందజేయడంతోపాటు నిరుపేద యువతులకు వివాహానికి అండగా నిలిచారని అన్నారు. ఇలా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టి మండలంతోపాటు జిల్లా వ్యాప్తంగా ప్రతి గుండెల్లో నిలిచిపోయిన



మహానుభావుడు వెంకటేశ్వర్ రావు అని, ఆయన మన మధ్య లేకపోవడం మనందరి దురదృష్టమని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఈ ట్రస్ట్ సేవలను ముందు ముందు ఇలానే కొనసాగిస్తామిన వారి కుటుంబ సభ్యులు వెల్లడించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నిర్మల శృతి, శ్వేత, శృతీష్ రావు, శ్రావణ్ రావు, ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ రావు, వెంకటేశ్వర్ రావు, సురేందర్ రావు, గోపాల్ రావు, ఎంపిటిసి లలిత, ఎఎంసి డైరెక్టర్ ప్రమోద్ రావు, అనిల్, కె.దేవేందర్, నారాయణ, సురేష్, బాలచందర్, వకీల్, వైద్య బృందం, గ్రామస్తులున్నారు.

# రాజన్న ఆలయంలో ఘనంగా ప్రారంభమైన గీతాజయంతి ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం వైభవంగా గీతా జయంతి ఉత్సవాలు ప్రార ంభం అయ్యాయి. ఉత్సవాల సందర్భం గా ఉదయం శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. గీతా హోమం, గీతా ప్రవచనాలు స్వామివారి అనుబంధాలయాలలో అర్చనలు చేశారు. గణపతి స్వామివారికి మహాభిషేకం, శ్రీ రాజరాజేశ్వర స్వామివార్లకు చతుషష్టి పూజ నిర్వహించారు. గీతా జయంతి ఉత్సవాలు ఆలయంలో మూడు రోజుల పాటు జరుగుతాయి.

# కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌ఛార్జిని కలిసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మాణిక్రవ్ ఠాక్రేను సిరిసిల్ల నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్ ముదిరాజ్ శుక్రవారంమర్యాదపూర్వకంగా కలిశారు.

# మంథని వార్త

# యేసు క్రీస్తు అడుగు జాడల్లో అందరు నడుచుకోవాలి

మంథని - ప్రభాతవార్త



యేసుక్రీస్తు అడుగు జాడల్లో అందరు నడుచుకోవాలని ఆయన చూపిన మార్గం ఎంతో పవిత్రమైనదని మంథని ఎఐపిపి కొండ శంకర్ అన్నారు. గురువారం రాత్రి మంథని పట్టణంలోని అండేడ్కర్ చౌరస్తాలో ప్రభుత్వ పరంగా నిర్వహించిన క్రిస్‌మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్ మస్ వేడుకలు నిర్వహించటం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. యేసు క్రీస్తు చూపించిన మార్గంలో అందరు నడుచుకోవాలని యేసు భోధనలు ప్రతి ఒక్కరు అలకించాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా అందించన కానుకలను క్రైస్థవులకు అందించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందంతో పాటు ఎలిషా చర్చికి సంబందించిన ఫాస్టర్లు, డిప్యూటీ తాహసీల్దార్ గిరి, ఆర్ఐ రాజిరెడ్డి తదితరులు పాలొ ్గన్నారు

# చర్చి ఫాదర్ కుటుంబాన్ని పరామర్శించి మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ చర్చి ఫాదర్ డానియల్ ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య పరామర్శించారు. చర్చి ఫాదర్ కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని వారికి అంతయ్య భరోసా కల్పించారు.

# చందుర్తి మండల కేంద్రంలో అయ్యప్ప మహా పడి పూజ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపంలో శుక్రవారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో సామూ హిక అయ్యప ్ప మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర ్వహి ంచారు. అయ్యప్ప గురుస్వామి మేఘరాజ్ శర్మ చేతుల మీదుగా ఈ మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు పులి సత్యం, అయ్యప్ప మాలాధారణ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు పొందారు. అయ్యప్ప స్వామి శరణు ఘోషతో ఆ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# 71 సర్వే నెంబర్ సీతారాంపూరం శిఖం భూమికి హద్దులు పెట్టి కాపాడండి

**- బై నెంబర్లు వేసి అక్రమ రిజ్ట్రేషన్లు చేసిన వాటిని రద్దు చేయండి**

**- అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి విజ్ఞప్తి చేసిన సిపిఐ నేతలు**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం సీతారాంపూర్ గ్రామ శివారులోని 71 సర్వే నెంబర్ శికం భూమి 13 ఎకరాల 23 గుంటలు ఉన్నదని, దీన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కుమ్మక్కై, శిఖం భూమిలో రోడ్లు వేసి భూమి అమ్ముతున్నారని, వీరిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, మాజీ జెడ్పిటిసి అందే స్వామీలు శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ.. దాదాపు రూ.100కోట్లు విలువ చేసే ఈ యొక్క శిఖం భూమిని దిగమింగాలని స్థానిక ప్రజాప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలోనే ఈ యొక్క సర్వే నెంబర్లు కొందరి వ్యక్తులకు బై నెంబర్లు వేసి అమ్మడం జరిగిందని, దీనిపై కూడా రిసర్వే చేయాలన్నారు. అక్రమ దారులు ఎంతటి వారైనా ఉపేక్షించొద్దని, గత ప్రభుత్వంలో సీతారాంపూర్ భూములను గద్దల్ల తన్నుకు పోయారని, అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం వల్ల భూ వ్యాపారం చేస్తూ భూ మాఫియాగా ఏర్పడి రెచ్చి పోతున్నారని, ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ కబ్జాలు చేస్తూ ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 71 భూములలో అక్రమంగా 71/ఏ, 71/బి, 71/సీ నెంబర్లు వేసి అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని వీటిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క భూమి హద్దులు కొలతలు చేసి ప్రభుత్వ ఆధీనములోకి తీసుకోవాలని ప్రజా ఉపయోగాలకు ఉపయోగించాలని వారు కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే అధికారులకు చెప్పి ఈ యొక్క స్థలం హద్దులు ఏర్పాటు చేసి కాపాడతానని ఆమె సిపిఐ నాయకులకు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## టెన్త్ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

మెదటి పేజి తరువాయి..



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** టెన్త్(పదవ తరగతి) విద్యార్థులు పరీక్షలు అంటే బెంబేలు ఎత్తేవద్దని ప్రశాంతంగా ఉండాలని, ఏలాంటి ఆందోళన లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు ధైర్యాన్ని కరీంనగర్ జిల్లా విద్యాధికారి(డీఈఓ) జనార్దన్ రావు ఇచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని సుభాష్ నగర్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు ఆయన వివరించారు. పదో తరగతి విద్యార్థుల లక్ష్య బోధన సంబంధించి విద్యార్థులతో సుమారుగా రెండు గంటలు ఒక్కొక్క విద్యార్థిని పరిశీలించి తగు సూచనలు ఇచ్చానని చెప్పారు. ఎస్ఏ 1 జవాబు పత్రాల పరిశీలన విద్యార్థి అవగాహన శక్తి విద్యా బోధనలో ఒక్కో విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నారో, మొత్తం తరగతి గదిలోని సుమారు 70 మంది విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. పదో తరగతి బోర్డు పరీక్షల దృష్టిలో ఉంచుకొని పలు సూచనలను ఉపాధ్యాయులకు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు కూడా లోప సవరణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. 6 నుంచి 9 తరగతుల కొద్దిమంది విద్యార్థుల భాష లోపాలను గుర్తించి విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ప్రతి విద్యార్థికి కనీస భాష సామర్థ్యాలు అందించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉపాధ్యాయులు మొదటి లాంగ్ బెల్ ముందు పాఠశాలలో ఉండాలని, ప్రార్థనలో హాజరు కాకపోతే ఆబ్సెంట్‌గా పరిగణించాలన్నారు.

## నాబార్డ్ నిధుల పనుల స్థితిగతులపై

# సమగ్ర నివేదిక సమర్పించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నాబార్డ్ నిధులతో చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనుల స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ గ్రామీణ ప్రాంతాల్లో నాబార్డ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నాబార్డ్ నిధులు వినియోగిస్తూ మంజూరు చేసిన అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులు, పూర్తి చేసిన పురోగతిలో ఉనన పనులు, వాటికి వినియోగించిన ఖర్చు వివరాలను శాఖల వారీగా అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కరీంనగర్ నాబార్డ్ ఎజీఎం జైప్రకాష్, విద్యా శాఖ తరుపున అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులున్నారు.

# సాధారణ ఎన్నికల వ్యయ వివరాలు డిసెంబర్ 29లోగా పూర్తిచేయాలి





**- జిల్లా సహకార అధికారి ఎస్.రామానుజచార్య**

**కరీంనగర్, ప్రభాతవార్త:** సాధారణ అసెంబ్లీ ఎన్నికలు 2023లలో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా చేసిన ఎన్నికల ఖర్చుల వివరాలను డిసెంబర్ 29లోపు సిద్ధం చేసి ఎన్నికల వ్యయ పరిశీలకునికి పంపించడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా సహకార అధికారి ఎస్.రామానుజచార్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సాధారణ అసెంబ్లీ ఎన్నికలు 2023 అభ్యర్థులు, ఏజెంట్లకు ఎన్నికల వ్యయ వివరాల సమర్పణపై శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ అసెంబ్లీ ఎన్నికలు 2023 ఎన్నికలలో అభ్యర్థులు ఖర్చు చేసిన పూర్తి వివరాలను ఎన్నికల సంఘం సూచించిన విధంగా సమర్పించాలని అన్నారు. ఎన్నికల్లో ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించని అభ్యర్థులను భవిష్యత్తులో పోటీ చేయడానికి ఎన్నికల సంఘం అనర్హులుగా ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సహాయ వ్యవ పరిశీలకులు మనోజ్ కుమార్, చొప్పదండి ఏఈవో జోయెల్, సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించాలి

మెదటి పేజి తరువాయి..

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల వివరాలను, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సకాలంలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.డిసెంబర్ 29న అభ్యర్థి ఖర్చుల వివరాలు రికన్సిలేషన్ ఉంటుందని, దీనికి పూర్తి వివరాలతో అభ్యర్థుల ప్రతినిధులు హాజరు కావాలని, రీకన్సిలేషన్‌పై అభ్యంతరాలను రాతపూర్వకంగా అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జనవరి 2లోపు పూర్తి స్థాయిలో అభ్యర్థులు ఎన్నికల ఖర్చు వివరాలకు సంబంధించి ఫారం 16ఎను సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికార శ్రీమాల, ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకులు అశోక్ కుమార్, ఎం.శ్రీనివాస్, రవిబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.






వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : బుగ్గారం, గొల్లపల్లి
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364